ప్రజాశక్తి
బుధవారం 4 అక్టోబర్ 2023 8 పేజీలు
గుంటూరు పల్నాడు





బిజెపి ప్రభుత్వం దిగిపోవాల్సిందే

- అధికారం మినహా జనం సమస్యలు పట్టని ప్రధాన పార్టీలు
- బిజెపికి ఎందుకు మద్దతిస్తున్నారో ప్రజలు నిలదీయాలి
- ప్రజా చైతన్యయాత్ర ప్రారంభంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్
- సెంటు స్థలం పేరుతో మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- పేదల ఇళ్లకు పట్టాలివ్వాలి : గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు
- సమస్యలపై పాదయాత్ర బృందానికి పలువురు వినతులు



పాదయాత్ర ప్రారంభం అనంతరం సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావుకు కండువాను కపుతున్న ఎంఎ గఫూర్



ప్రజాశక్తి-తాడేపల్లి

వ్యవస్థలన్నింటినీ నాశనం చేసి మత భావాలను జొప్పిస్తున్న కేంద్రంలో పరిపాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వం దిగిపోవాల్సిందేనని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్ అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో సిపిఎం చేపట్టాన ప్రజా చైతన్య పాదయాత్రను ఆయన తాడేపల్లిలోని ఉండవల్లి సెంటర్‌లో మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. గఫూర్ మాట్లాడుతూ ప్రజలను విస్మరించి అధికారం కోసం ప్రధాన రాజకీయ పక్షాలు వెంపర్లాడుతున్న నేపథ్యంలో ప్రజా సమస్యలపై సిపిఎం నికరంగా పోరాడుతోందని, పాదయాత్ర అందులో భాగమని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పోలవరంలో లక్షలాది మంది ప్రజలను ముంచారని, భుములు కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇంకా ఇవ్వలేదని విమర్శించారు. పోలవరం నిర్వాసితులకు ఇంటి సౌకర్యంతో పాటు భూమి, వైద్యం అందే విధంగా చూడాలన్నారు. ఇటీవల సిపిఎం పాదయాత్ర చేసిన తరువాత కొంత కదలిక వచ్చిందని గుర్తు చేశారు. కమీషన్ల కక్కుర్తి కోసం రాష్ట్ర ప్రభుత్వం.. కేంద్ర ప్రభుత్వం చెప్పినట్లు ఆడుతోందని ఎద్దేవ చేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాం నుండి

2లో



సిసి కెమెరాలో రికార్డు అయిన శిశువును ఎత్తుకెళ్తున్న మహిళ ఫొటో

జిజిహెచ్‌లో శిశువు కిడ్నాప్

- రోగుల సహాయకుల ముసుగులో శిశువుల అపహరణ
- ఆచూకీ కోసం పోలీసుల అన్వేషణ
- మరోసారి వెల్లడైన భద్రత, పర్యవేక్షణ లోపాలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)లో ఏడురోజుల శిశువు కిడ్నాప్ కలకలం రేపింది. అధికార యంత్రాంగం ఉలిక్కిపడింది. ఆస్పత్రిలో భద్రతా లోపాల డొల్లతనం మరోసారి వెల్లడింది. ఆస్పత్రిలో శిశువుల అపహరణ కొత్తకాకున్నా ఈసారి పట్టపగలే ఒక మహిళ తీసుకువెళ్తున్నా భద్రతా సిబ్బంది ఎవ్వరూ గమనించ లేదు. ఆస్పత్రిలో పోలీసుల నిఘా అంతంత మాత్రంగానే ఉన్నట్లు స్పష్టమవుతోంది. మొత్తం ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది కనుసన్నల్లోనే భద్రతా ఏర్పాట్లు మొక్కుబడిగా ఉన్నాయి.

గతేడాది ఇదే రీతిలో ఒక శిశువును రాత్రి వేళ కిడ్నాప్ చేయగా 36 గంటల తరువాత పోలీసులు నిందితురాలిని గుర్తించి శిశువును రక్షించారు. శిశువుల ఆచూకీ తెలియని ఘటనలూ ఉన్నాయి. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి జరిగినా మంగళవారం జరిగిన కిడ్నాప్ వ్యవహారంలో నిందితురాలి ఆచూకిని ఇంకా కనుగొనలేకపోయారు. సిసి కెమెరా పుటేజిలో నిందితురాలి ఫొటో స్పష్టంగా కనిపించింది. శిశువును తీసుకువెళ్తున్న దృశ్యాలను అధికారులు రికార్డుల నుంచి స్వాధీనం చేసుకున్నారు. అయితే పోలీసు అధికారులంతా నగరంపాలెం వద్ద మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి అరెస్టు నేపథ్యంలో బందోబస్తులో నిమగ్నం కావడంతో శిశువు కిడ్నాప్ వ్యవహారం సీరియస్‌గా తీసుకోలేదని తెలుస్తోంది.

గతేడాది అరండల్‌పేట, ప్రభుత్వ ఆస్పత్రిలో పిల్లలను అపహరించిన మహిళను సిసి పుటేజీల ఆధారంగా పోలీసులు రెండు రోజుల వ్యవధిలో పట్టుకుని ఏలూరు జిల్లా జంగారెడ్డి ప్రాంతానికి చెందిన కిడ్నాప్ ముఠా పనిగా నిర్ధారించారు. ఆ కేసులో అరెస్టయిన నిందితులకు తరువాత బెయిల్ వచ్చింది. అయితే ఈ సారి సిసి కెమెరాలో రికార్డయిన మహిళకు, గతేడాది పట్టుపడిన మహిళకు సంబంధం లేదని కొత్తపేట పోలీసులు తెలిపారు. మాత శిశుసంరక్షణ కేంద్రం వార్డు నుంచి శిశువును అపహరించినట్టు కొద్దిసేపటికే గుర్తించినా పోలీసులు నగరంలోని వివిధ ప్రాంతాల్లో తనిఖీలు చేసిఉంటే కొంత ఫలితం ఉండేదనే వాదన వినిపిస్తోంది.

గుంటూరులోని కొబ్బరికాయల సాంబయ్య కాలనీకి చెందిన షేక్ రోష్నికి గతనెల 26న బాలిక శిశువు జన్మించింది. మంగళవారం సాయంత్రం డిశ్చార్జి కావాల్సి ఉండగా మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో శిశువుకు పాలుపట్టిన రోష్ని కొద్దిసేపు విశ్రాంతి తీసుకునేందుకు నిద్రకు ఉపక్రమించింది. సాయంత్రం 4 గంటల ప్రాంతంలో నిద్రలేచి చూసేసరికి శిశువు కన్పించకపోవడంతో అధికారులకు ఫిర్యాదు చేసినట్లు కొత్తపేట సిఐ అన్వర్ బాష తెలిపారు. అధికారులు ఆస్పత్రిలోని 106 వార్డును సందర్శించి వివరాలు సేకరించారు. అనుమానిత మహిళ ఫొటో, వీడియోను మీడియాకు పంపామని తెలిపారు. ఆచూకి తెలిసినవారు కొత్తపేట సిఐ 8688831320, ఎస్ఐ 8688831321 నంబర్లుకు సంప్రదించాలని కోరారు.

గుంటూరులో నిరసన



రైతులను చంపిన వారిపై చర్యలేవి?

బ్లాక్‌డే నిరసన ర్యాలీల్లో రైతు, కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీలు

సత్తెనపల్లిలో నిరసన



వార్తలు 4, 5 పేజీల్లో

జిల్లాలో మినీ ఫిష్‌వెండింగ్ యూనిట్లు : కలెక్టర్

7లో

హత్యాయత్నం కేసులో ఎ12గా బ్రహ్మారెడ్డి

2లో

మాజీ మంత్రి బండారుకు బెయిలు

వార్త మెయిన్‌లో

బిజెపి ప్రభుత్వం దిగిపోవాల్సిందే



ఎర్రబాలెంలో రహదారి దుస్థితిని పరిశీలిస్తున్న నాయకులు



ఎర్రబాలెంలో స్థానికులతో మాట్లాడుతున్న పాశం రామారావు

(మొదటి పేజీ తరువాయి)

వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కాలేదని, ఈ ప్రాజెక్టుకు కేంద్రం నిధులు కేటాయించకుండా, రాష్ట్రం పట్టించుకోకుండా ఎలా పూర్తవుతుందని ప్రశ్నించారు. విశాఖ రాజధాని అంటూ, అక్కడికి వెళ్తానంటూ మూడేళ్ల నుండి చెబుతున్న జగన్ తాడేపల్లిలోనే ఉంటూ రాజధానిపై రకరకాల డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపికి వైసిపి, టిడిపి ఎందుకు మద్దతిస్తున్నాయని ప్రజలు ప్రశ్నించాలన్నారు. రాష్ట్రానికి అన్యాయం చేసిన మోడీ విధానాలు మార్చడానికి లౌకికశక్తులు, వామపక్షాలు మద్దతు ఇవ్వాలని కోరారు. రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ ఇవ్వలేదని, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఎటు పోయాయో తెలియదని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. సిఎం మూడు రాజధానులు అంటుంటే ప్రధాన మంత్రి నోరు ఎందుకు మెదపడంలేదని ప్రశ్నించారు. మూడు రాజధానులు కాదు 30 రాజధానులు పెట్టుకోవాలని బిజెపి నాయకులు జివిఎల్ నరసింహారావు మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఇప్పటి వరకు వెనకబడిన రాయలసీమలో ఒక్క ప్రాజెక్టు కూడా పెట్టలేదని, ఉద్యోగావకాశాలు లేవని అన్నారు. రాజశేఖరరెడ్డి సిఎంగా ఉన్నప్పుడు కనీసం ప్రజల సమస్యలు వినేవారని, అయితే జగన్ మాత్రం నియంత పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు.

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ రాజకీయం అంటే ప్రజలకు సేవ చేయాలని, అన్ని పార్టీలు అందుకు కట్టుబడి ఉండాలని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కారం అయ్యేంత వరకు పోరాడడం పాదయాత్ర ఉద్దేశమని చెప్పారు. మంగళగిరి నియోజకవర్గంలో 30 వేల మందికి ఇళ్లస్థలాలు ఇప్పించి ఇళ్లు వేయించిన ఘనత సిపిఎంకే దక్కుతుందన్నారు. పాలకులు శుష్క వాగ్దానాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతుంటే అందుకు భిన్నంగా సిపిఎం చెప్పిందే చేస్తుందని అన్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ, పోరంబోకు, ఇరిగేషన్ స్థలాల్లో నివాసం ఉంటున్న పేదలకు ఎక్కడ ఉన్న వారికి అక్కడే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివాదంలో ఉన్న రాజధాని భూములను సెంటు స్థలం చొప్పున పేదలకు ఇస్తామని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కోర్టు తీర్పుల పేరుతో సెంటు స్థలం వస్తుందో రాదో తెలియని త్రిశంకు స్వర్గంలో ప్రజలు ఉన్నారని చెప్పారు. రైల్వే స్థలాన్ని ప్రభుత్వం డబ్బు చెల్లించి రెవెన్యూ పోరంబోకుగా మార్పుచేసి పట్టాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలోని అనంతరపురం తదితర జిల్లాల్లో ఈ విధంగా చేశారని గుర్తు చేశారు. తాడేపల్లి ప్రాంతంలో వాగు మరమ్మతుల గురించి పట్టించుకోవడంలేదని, శ్మశాన స్థలాల సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు.

సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీ వరకు పాదయాత్ర జరుగుతుందని, 16వ తేదీన మంగళగిరి ఎంటిఎంసి కార్యాలయం ముందు జరిగే ధర్నాలో పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఎ చిష్టి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.రవి, ఇ.అప్పారావు, ఎస్ఎస్ చెంగయ్య, సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు, జెవి రాఘవులు, తాడేపల్లి మండల కార్యదర్శి డి.వెంకటరెడ్డి, నాయకులు డి.శ్రీనివాసకుమారి, కె.శివరామకృష్ణయ్య, ఎం.పకీరయ్య పాల్గొన్నారు.

ప్రజల్ని పలకరిస్తూ.. సమస్యలు వింటూ...

పాదయాత్రలో నాయకులు ప్రజలు చెప్పిన సమస్యలు వింటూ ముందుకు సాగుతున్నారు. వివిధ సెంటర్లలో ప్రజలు తమ ఇళ్ల ముందుకు వచ్చిన నాయకులను సాదరంగా ఆహ్వానం పలుకుతున్నారు. మధ్యలో వ్యాపారస్తులు పలకరించి వారి బాగోగులు గురించి అడిగి తెలుసుకున్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చపల్లి సుందరయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా గ్రామాల్లో అరుణ పతాకాలను ఆవిష్కరించారు. మంగళవారం ఉండవల్లి, పెనుమాక, ఎర్రబాలెం గ్రామాలతో పాటు తాడేపల్లి పట్టణంలోని డోలాస్‌నగర్ వరకు పాదయాత్ర సాగింది. రాజధాని పారిశుధ్య కార్మికులు తమకు నెలనెలా జీతాలు సక్రమంగా వచ్చే విధంగా చూడాలని వినతిపత్రం అందజేశారు. పుష్కర కాలనీ బాధితులు తాము ఉండే చోటే స్థలాలకు పట్టాలివ్వాలని వినతి పత్రాలు ఇచ్చారు.



పాదయాత్ర బృందానికి వినతిపత్రం ఇస్తున్న కార్మికుడు



వాగు సమస్యను పరిశీలిస్తున్న పాదయాత్ర బృందం



ప్రారంభ సభలో ప్రజానాట్య మండలి కళాకారుల గేయాలాపన

జోరు వానలోనూ పాదయాత్ర

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ప్రజా చైతన్య పాదయాత్ర మంగళగిరి మండలం రాజధాని గ్రామమైన ఎర్రపాలెంలో జోరువానలోనూ సాగింది. ఎర్రబాలెంలో చిన్నపాటి వర్షానికి డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తున్నదని బృంద సభ్యులు గుర్తించారు. కాల్వల నిర్మాణం సరిగా లేక మురుగు నీరంతా రోడ్లపైకి వచ్చి చేరుతోందని చెప్పారు. ఇండస్ట్రియల్ ఏరియా, కొండ పోరంబోకు, ఫారెస్ట్ ఏరియాల్లో 50 ఏళ్లకు పైగా ఇల్లు వేసుకుని నివాసం ఉంటున్నారని వారందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరుతున్నా అధికారులు స్పందించడం లేదని స్థానికులు వాపోయారు. బసవతారక నగర్‌లోనూ ఇళ్ల పట్టాల సమస్య తీవ్రంగా ఉందని పాదయాత్ర బృందానికి స్థానికులు తెలిపారు.

ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో రైతులకు, అసైన్డ్ రైతులకు ఇవ్వవలసిన కౌలును నేటికీ ఇవ్వలేదన్నారు. అసైన్ రైతులకు రెండేళ్ల నుండి కౌలు అందడం లేదన్నారు. మే నెలలో ఇవ్వవలసిన కౌలు నేటికీ ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పారిశ్రామిక వాడలో కనీస మౌలిక వసతులు కల్పించి పారిశ్రామికవాడ అభివృద్ధికి, ఉత్పత్తికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికులకు కనీస వేతన చట్ట ప్రకారం రూ.21 వేల వేతనాన్ని అందించాలని డిమాండ్ చేశారు. గ్రామంలో గాంధీ విగ్రహానికి సిపిఎం రాష్ట్ర నాయకులు సూర్యారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం జెండాను ఎస్.రామరాజు ఆవిష్కరించారు.

పారిశుధ్య కార్మికుల వినతి

తమ గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేసినా తమకు వేతనాలను మాత్రం నామమాత్రంగానే ఇస్తున్నారని పారిశుధ్య కార్మికులు వాపోయారు. ఈ మేరకు పాదయాత్ర బృందానికి వినతిపత్రం ఇచ్చారు. రూ.12 వేల జీతంతో కుటుంబాలు గడవడం కష్టమవుతోందని, తమను ఆప్కాస్‌లో చేర్చి కనీస వేతనాన్ని అమలు చేయాలని కోరారు. కనీసం సబ్బులు, నూనె, యూనిఫాం, చెప్పులు వంటివి కూడా ఇవ్వటం లేదన్నారు. రూ.15 వేలు జీతం, రూ.6 వేలు మెడికల్ అలవెన్స్ కలిసి రూ.21 వేలు ఇవ్వాలని కోరారు. పాదయాత్రలో నాయకులు వి.దుర్గారావు, ఎం.భాగ్యరాజు, వి.వెంకటేశ్వరరావు, జి.కృష్ణ, కె.ఆంజనేయులు, జి.నాగేశ్వరరావు, బి.బోస్, ఎం.బాలాజీ, ఎస్.వెంకటనారాయణ, వై.కమలాకర్, ఎస్.రాధిక పాల్గొన్నారు. పాదయాత్రకు ముందుగా ప్రజానాట్య మండలి కళాకారులు ప్రత్యేక గేయాలను ఆలపించారు.

ఆరోగ్య సురక్షకు విశేష స్పందన : జెసి రాజకుమారి

ప్రజాశక్తి-మంగళగిరి

స్థానిక ఇందిరానగర్ డాక్టర్ వైఎస్ఆర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు జరిగింది. క్యాంపులో 13 రకాల వైద్య సేవల విభాగాలను ఏర్పాటు చేశారు. రోగులకు 8 మంది వైద్యులు, నలుగురు స్పెషలిస్టులు వైద్య సేవలు అందించారు. 641 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్, నగర పాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ రాజకుమారి, జేఎఎస్ స్టేట్ మోడల్ ఆఫీసర్ ఇంతియాజ్, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు సందర్శించారు. వైద్యులు రోగులకు అందిస్తున్న సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. జేసీ రాజకుమారి, ఎమ్మెల్సీ మురుగుడు ద్వారా విద్యార్థులకు కళ్ళజోళ్ళు, అభా హెల్త్ కార్డులు, టీబీ రోగులకు పౌష్టికాహారం బ్యాగులు పంపిణీ చేశారు. అనంతరం జేసీ మాట్లాడుతూ వైద్య శిబిరంలో ఎనిమది మంది వైద్యులు, నలుగురు స్పెషలిస్టులు వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. జిల్లాలో 45 రోజులు పాటు 259 హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. హెల్త్ క్యాంపులకు ప్రజల నుండి మంచి స్పందన వస్తుందన్నారు. ఎమ్మెల్సీ మురుగుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్య, వైద్యంకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఇంటి వద్దకే వచ్చి వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలు గుర్తించి సురక్షలో వైద్య సేవలందించి ఉచితంగా మందులు ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో ఆప్కో చైర్మన్ ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, కమీషనర్ శారదా దేవి, హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష, అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతిరావు, డీఈ శ్యామల కృష్ణారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. హెల్త్ క్యాంపులో నిర్మల ఫార్మసీ కళాశాల, వీజే డిగ్రీ కళాశాలలకు చెందిన ఎన్ఎస్-ఎస్ విద్యార్థులు రోగులకు సేవలు అందించారు.

హత్యాయత్నం కేసులో ఎ12గా బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి - మాచర్ల

టిడిపి మాచర్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదైంది. నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలం గొట్టిపాళ్లలో గత నెల 29న టిడిపి, వైసిపి మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘటనకు సంబంధించి హత్యయత్నం కేసులో బ్రహ్మారెడ్డిని ఎ12గా పోలీసులు నమోదు చేశారు. ఆ రోజు గ్రామంలో జరుగుతున్న జాతర సందర్భంగా వైసిపి నాయకుల ఇళ్ల ముందు రంగు, కుంకుమ పడటంతో మొదలైన ఘర్షణలో ఇరు పార్టీల శ్రేణులు రాళ్లు, కర్రలతో దాడులు చేసుకున్నాయి. ఈ కేసులో టిడిపి నాయకులపై హత్యాయత్నం కేసు నమోదైంది. వైసిపి నాయకులపై పథకం ప్రకారం దాడి జరిగిందని, దాడి కోసం జరిగిన కుట్రలో బ్రహ్మారెడ్డి పాత్రదారి అని అంటూ కేసులు పెట్టారని టిడిపి నాయకులు పంగులూరి ఆంజయ్య అన్నారు. ఘర్షణ జరిగిన రోజు బ్రహ్మారెడ్డి తిరుపతిలో ఉన్నారని, ఇక్కడ లేని మనిషిపైన కేసు ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. ఘర్షణలో టిడిపి వారిపై పెద్ద సెక్షన్లు, వైసిపి వారిపై చిన్న సెక్షన్లు నమోదు చేస్తున్నారని అన్నారు. పోలీసు అధికారులు రాజకీయ వత్తిళ్లకు తలొగ్గి అధికార పార్టీకి ఒకలా, ప్రతిపక్షానికి మరోలా చట్టాలను వర్తింపజేస్తున్నారని విమర్శించారు.

కేసు నమోదుపై జీవీ ఆంజనేయులు ఖండన

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

బ్రహ్మారెడ్డిపై కేసు ఎలా పెడతారని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు ప్రశ్నించారు. ఈ మేరకు నరసరావుపేటలోని టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో విధ్వంస, అరాచక పాలనకు ఈ కేసు నమోదే నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రోద్బలంతోనే పోలీసులు ఈ అక్రమ కేసు నమోదు చేశారని, సెక్షన్ 307 కింద నమోదు చేసిన కేసులో బ్రహ్మారెడ్డి పేరు చేర్చడం ముమ్మాటికీ రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని అన్నారు. పోలీసులు చట్టప్రకారం నడుచుకోవడంలేదని, బ్రహ్మారెడ్డిపై కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.



అంతర్జాతీయ సంస్థకు అధ్యక్షులుగా ఎఎన్‌యు ప్రొఫెసర్

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాలలోని సూక్ష్మజీవ శాస్త్ర విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఆదిపూడి అమృతవల్లి ఏషియన్ పిజిపిఆర్ సొసైటీ అనే అంతర్జాతీయ విజ్ఞాన సంస్థకు ఇండియన్ చాప్టర్ (భారత దేశ విభాగానికి) అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. సెప్టెంబర్ 19నుంచి 21వరకు బెంగళూరులో జరిగిన ఏషియన్ పిజిపిఆర్ సొసైటీ 8వ జాతీయ సదస్సులో ఆమె ఎన్నిక జరిగింది. సుస్థిర వ్యవసాయం, ఉపయోగకరమైన సూక్ష్మజీవులు ప్రధాన ఉద్దేశంగా ఈ సంస్థను ప్రొఫెసర్ ఎమ్. ఎస్.రెడ్డి (అమెరికా) 2009లో స్థాపించారు. ఈ సంస్థలో 17 దేశాలకు చెందిన అంతర్జాతీయ శాస్త్రవేత్తలు, పరిశోధకులు, పారిశ్రామికవేత్తలు సభ్యులుగా ఉన్నారు. భారతదేశంలో ఐఎఆర్ఐ, ఐసిఆర్ఐఎస్ఏటి, ఐఐ ఎస్ సి, ఐసిఎఆర్ వంటి జాతీయ సంస్థల నుండి రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, అగ్రికల్చర్, హార్టికల్చర్ విశ్వవిద్యాలయాల నుండి ప్రముఖ శాస్త్రవేత్తలు సుమారు 1200 వరకు శాశ్వత సభ్యత్వం కలిగి ఉన్నారు. మిరప తోటల వ్యాధి నిరోధకత, టమోటో, మిరప నాణ్యతలో సూక్ష్మజీవుల పాత్రపై పరిశోధనలు పరిశోధనాత్మక పత్రాల పేటెంట్ల ఆధారంగా అమృతవల్లిని అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఆమె రెండేళ్లు కొనసాగునున్నారు. ఈమె ఆధ్వర్యంలో ఏప్రిల్ వచ్చే ఏడాడి 9వ జాతీయ సదస్సు తమిళనాడులోని కోయంబత్తూర్‌లో, అంతర్జాతీయ సదస్సు తైవాన్ లో నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు అమృత వల్లి తెలిపారు.

పొలాలకు నేడు విద్యుత్ సరఫరా ఉండదు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం, ఇప్పటం, మెల్లెంపూడి గ్రామాలలోని వ్యవసాయ పంట పొలాలకు అందించు విద్యుత్ సరఫరా, కేఎల్ యు రోడ్డులోని విద్యుత్ లైన్లు మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడుతుందని మంగళగిరి విద్యుత్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అక్కల సత్యనారాయణ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల ప్రజలు విషయాన్ని గమనించి, విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

భవ్యశ్రీ హత్యకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

పాల్గొన్న ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

చిత్తూరు జిల్లా పెనుమూరు మండలంలో ఇంటర్ విద్యార్థి భవ్యశ్రీపై అత్యాచారం చేసి హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బిసి సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి గుంటూరులో కొవ్వొత్తుల ర్యాలీ జరిగింది. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం నాయకత్వంలో స్థానిక అంబేద్కం సెంటర్ నుంచి ర్యాలీ శంకర్‌విలాస్ వరకు కొనసాగింది. భవ్యశ్రీ హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని చంద్రగిరి ఏసురత్నం డిమాండ్ చేశారు. భవ్యశ్రీ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



జిజిహెచ్‌లో ప్రతి శనివారం ఫిస్టులా ఆపరేషన్లు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి శనివారం ఫీస్టులా ఆపరేషన్‌లు చేసే విధంగా ఏర్పాట్లు చేయాలనీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ ఆదేశించారు. మంగళవారం ఆయన సి టి వి ఎస్ థియేటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓ టి లో పేరుకుపోయినా చెత్తను వస్తువులను సామాగ్రిని బయటకు పంపించి శుభ్రం చేశారు. ఆపరేషన్ థియేటర్‌లు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రి కి నమ్మకంతో వస్తున్న రోగులకు ధైర్యం కల్పించాలన్నారు.

కాన్పుల వార్డులో వసూళ్లపై విచారణకు ఆదేశాలు..

కాన్పుల వార్డులో ఆడ పిల్ల పుడితే రెండు వేలు, మగ పిల్ల వాడు పుడితే మూడు వేలు తీసుకుంటున్నారని పలువురు బాధితులు సూపరింటెండెంట్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ విషయంపై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సివిల్ సర్జన్ ఆర్ఎంవోను ఆదేశించారు. సూపరింటెండెంట్ వెంట ఆర్ఎంవో డాక్టర్ సతీష్‌కుమార్,నర్సింగ్ సూపరింటె ండెంట్ ఆశా సజనీ, పరిపాలనఅధికారి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

అపరిశుభ్రతపై ఆగ్రహం

ప్రభుత్వ ఆసుపత్రిలో పలు విభాగాల్లో అపరిశుభ్రంగా ఉన్నపరికరాలకు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మంగళవారం శుభ్రపరిచారు. తుప్పు పట్టిన వస్తువులు, చెక్కలకు ఇనుప వస్తువులకు మాత్రం స్వయంగా ఆయన బ్రెష్ పట్టి వాటికీ రంగులు వేసి అందంగా తీర్చి దిద్దారు. స్వచ్ఛ సంకల్పంతో శ్రమదానం చేపట్టామని ఆయన చెప్పారు.

ఆహారంలో నాణ్యత పెంచండి

పేద రోగులకు అందించే ఆహార పదార్థాల నాణ్యత పెంచాల్సిన అవసరం ఉందని ఆసుపత్రి సూపరింటె ండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ ఆదేశించారు. మంగళవారం సూపరింటెండెంట్ వార్డుల తనిఖీల్లో భాగంగా ప్రైవేట్ క్యాంటీన్ నిర్వాహకులు అందిస్తున్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. రోగులకు అందిస్తున్న భోజనం కొద్దిగా పర్వాలేదని సాంబారు మాత్రం నీళ్ల మాదిరిగా ఉందని ఆయన చెప్పారు. రోగులకు భోజనం పెట్టేందుకు కనీసం స్పూన్‌లు లేకుండా చేయడం దారుణమని ఆయన అన్నారు. కూరలు సరిగా లేవని, నాణ్యత పెంచమని పలు మార్లు చెప్పినా మార్పు రాకపోవడం విచారకరమన్నారు. ఈ విషయాన్నీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లతానని ఆయన హెచ్చరించారు.

గుండె ఆపరేషన్లు జరుగుతున్నాయి

పేద రోగులకు నిరంతరం గుండె ఆపరేషన్ జరిగే విధంగా చర్యలు చేపడుతున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. గుండె జబ్బుల వార్డు ను ఆయన పర్యటించి చికిత్స పొందుతున్న బాధితులను ఆయన పరామర్శించారు. గుండె ఆపరేషన్‌లు ఎంతో అద్భుతంగా చేసారని గుండె ఆపరేషన్ బాధితులు నంబూరు సాల్మాన్, కె లక్ష్మయ్య అన్నారు.

ప్రకృతివైద్య జీవన విధానమే శ్రేయస్కరం

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న శ్రీదేవి

ప్రకృతి వైద్య విధానం ద్వారా వ్యాధులు రోగంగా మారకుండా శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతగానో దోహద పడుతుందని కేంద్ర ప్రభుత్వ ప్రకతివైద్య విభాగం పాలకమండలి సభ్యురాలు బొల్లాప్రగడ శ్రీదేవి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బ్రాడీపేట బండ్లమూడి హనుమాయమ్మ డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో నిత్యజీవితంలో ప్రకతి వైద్య విధానాలు, ప్రకతిలో లభించే ఆహార ఉత్పత్తుల ప్రయోజనాలు, శారీరక వ్యాయామం, ప్రాణాయామాల వల్ల కలిగే జీవన ప్రమాణాలపై శ్రీదేవి సోదాహరణ ప్రసంగాలతో పాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ ఆయుష్ మంత్రిత్వ శాఖ ప్రకతి వైద్యానికి విశేష ప్రాధాన్యత ఇస్తూ అన్ని ప్రభుత్వాసుపత్రులలో ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసి ప్రోత్సహిస్తుందని తెలియజేశారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి కౌసల్యాదేవి అధ్యక్షత వహించగా, డాక్టర్ విజయభాస్కర్, డాక్టర్ ఆర్.వి.ఎస్.ఎస్.శర్మ, హనుమ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ రాధా మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు అందిస్తున్న ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని పొన్నూరు శాసనసభ్యులు వెంకట రోశయ్య అన్నారు. పట్టణంలోని 13 వ వార్డు జయ భారతి రెడ్డి నగర్ కాలనీ లోని అర్బన్ హెల్త్ సెంటర్ లో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు జిల్లా వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ బొద్దులూరి రంగారావు అధ్యక్షత వహించారు. సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ సేవలతో పాటు 7 రకాల వైద్య సేవలు, ఉచిత మందులు, అందించటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కమిషన్ సభ్యులు షేక్ సైపుల్లా , స్టేట్ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ దాసరి నారాయణరావు, పొన్నూరు ఏఎంసీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు ఎంపీటీసీలు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE II ADDL.SENIOR CIVIL JUDGE: GUNTUR
O.S .NO:390 /2016

Between:
Ganipisetty Venkateswaramma…. Plaintiff
And
Ikkurthi Akka Rao and others ….Defendants

To.
D-5: Prathivada Bhulakshmi,D/o.Ikkurthi Akka Rao,W/o.Prathivada Amara Lingeswara Swamy, R/o.Aditya Gardens, 1 st apartments, Etukuru,Guntur.

పై నెంబరు దావాలో 5వప్రతివాది అయిన మీకు సమన్లు నిమిత్తము శ్రీకోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఆర్డరు వేస్తూ ది:30-10-2023కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని,మీ తరపు వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణ లు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది:30-10-2023

చాగంటి నరసింహ రెడ్డి,
పసుపులేటి శ్రీనివాస రావు,
వాది తరపు న్యాయవాదులు, గుంటూరు.

వేలం ప్రకటన
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.P. No. 94/2020 in OS No. 503/2019

Between :
Mallola China Pakeer S/o Chalamaiah, Somasundara Palem (V) ... DHR
And
Yanumala Veeraiah S/o Sambaiah, Somasundara Palem (V) .... JDR

పై నెంబరు ఇ.పి.లో ఈ దిగువ షెడ్యూలు దాఖలా జెడిఆర్ యొక్క స్థిరాస్తిని పై కోర్టు వారిచే ది. 20-10-2023వ తేదీ ఉదయం 10-30 గం.ల లగాయతు వేలం వేయబడును. కావలసిన వారు వేలంపాటలో పాల్గొని పాడుకొనవచ్చును.

షెడ్యూలు

Guntur District, Duggirala Sub District, Perukalapudi Gram Panchayat Area, Perukalapudi Village, S.No. 161/7A an extent of Ac. 0.65 Cents out of Ac.2.75 cents Wet land bounded by :
East : Circar Land
South : Land of Vuyyuru Satish Babu
West : Land of Nalgonda Srinivasa Rao
North : Land of Danaboina Sarveswara Rao
with in the four boundaries an extent of Ac. 0-65 cents out of Ac. 2-75 cents with easementary rights.
DHR value : Rs. 7,63,049/-
Amina Value Rs. 7,95,044/-

Sale Date : 20-10-2023.
నోట్ : ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు లేవు
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

యం.మాణిక్యరావు,
డిహెచ్ఆర్ తరపు అడ్వకేటు,
తెనాలి.
సెల్ : 91821 26560

పేపరు పబ్లికేషన్
Notice of the Day Fixed Settling a Sale Proclamation U/ Order 21 Rule 66 of CPC
మహారాజశ్రీ పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి వారి కోర్టులో
EP No. 27/2022 in OS No. 15/2019

Between :
Shaik Rahamatune Bi .. Petitioner / DHR
And
Syed Fathima Bi .... Respondent / JDR
To,
Smt. Syed Fathima Bi, W/o Late Syed Peera, Muslim, 53 yrs aged, R/o D.No. 5-195/A, Kommuru (V), Kakumanu Mandal, Guntur Dist. Ponnuru JCJC

పై నెంబరు EP No. 27/2022 in OS No. 15/2019 డిక్రీ హోల్డర్ వేలం నిమిత్తం దరఖాస్తు చేసినందున మీకు యిందుమూలంగా తెలియజేయటమైనది. 2023వ సంవత్సరం అక్టోబర్ నెల 20వ తేదీన వేలం షరతులు నిర్ణయించుటకు శ్రీ కోర్టువారు ఏర్పరచినారు. సదరు కోర్టువారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు నోటీసును తీసుకొనక కాలయాపన చేస్తున్నారు కాబట్టి శ్రీ కోర్టువారు ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు U/o 21 Rule 66 CPC తెలియజేయటమైనది. కావున ది. 20-10-2023 ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, పరోక్షంగా గానీ, మీకున్న అభ్యంతరములు తెలియపరచ వలయును. లేనిచో మీ పరోక్షంలో విచారించి తీర్మానించెదరని యిందుమూలంగా తెలియజేయటమైనది.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా : 20-10-2023

ఇట్లు
MALLELA ERESU, B.A. B.L.,
Advocate & Notary,
Dandapati Nasaramma
Advocates,
Near RTC Dept,
Ponnuru, Guntur Dist.
Cell : 9440518613.

వేలం ప్రకటన
మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.P. No. 200/2019 in OS No. 135/2019

Between :
Redrouthu Ram Mohan Rao
Chakrayapalem Village ... DHR
And
Chandu Samrajyam (died),
Chandu Prasada Rao and others,
Chakrayapalem Village .... JDRs

పై నెంబరు ఇ.పి.లో ఈ దిగువ షెడ్యూలు దాఖలా జెడిఆర్స్ యొక్క స్థిరాస్తిని పై కోర్టు వారిచే ది. 30-10-2023వ తేదీ ఉదయం 10-30 గం.ల లగాయతు వేలం వేయబడును. కావలసిన వారు వేలంపాటలో పాల్గొని పాడుకొనవచ్చును.

షెడ్యూలు

Guntur District, Tenali Regn. District - Kolluru Sub D-Vemuru Mandal - Kuchellapadu Village - Vellabadu Village Panchayat area- Kuchellapadu Village, D.No. 376-4, an extent of Ac.2-30 Cents, out of it an extent of Ac.1-66 cents of wet land bounded by :
East : Land of Thodeti Yesudasu
North : Land of Thodeti Yesudasu
Again East : Land of Thodeti Yesudasu
South : Polimera Circar Donka
West : Land of Addepalli Ravi
Again North : Land of Pinnamaneni Venkateswara Rao
with in the four boundaries an extent of Ac. 1-66 cents of wet land
DHR value : Rs. 25,00,000/-
Amina Value Rs. 16,60,000/-
Sale Date : 30-10-2023.
నోట్ : ఇ.పి. షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీ కోర్టువారు ది. 11-4-2019న జప్తు చేసియున్నారు. ఇ.సి. దాఖలా 1 మరియు 2 కాలంల ప్రకారం ది. 7-8-2021 మరియు 31-10-2021న వరహాపురం పిఏసిఎస్ వారికి తనఖా చేసియున్నారు. శ్రీ కోర్టువారి జప్తు తర్వాత తనఖా కాబట్టి, సదరు తనఖాకు లోబడనవసరం లేదు.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

ఎం.శ్రీనాథ్‌రెడ్డి,
ఎ.విజయకుమారి,
డిహెచ్ఆర్ తరపు అడ్వకేట్స్,
తెనాలి. సెల్ : 8501976789

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

నాక్లైంయిట్ అయిన సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల గ్రామానికి చెందిన పూనాటి చంద్రశేఖరరావు తండ్రి పూనాటి కోటిరత్నం వలన సమాచారం పొంది యావన్మందికి తెలిజేయునది ఏమనగా

నా క్లైయింటు పూనాటి కోటిరత్నం సత్తెనపల్లి పట్టణానికి చెందిన సొలస వెంకట నరశింహారావు తండ్రి వెంకట రామసుబ్బయ్య గారి వద్ద 05-01-2015 తెదీన సత్తెనపల్లి 5వ వార్డులో డోర్ నెం 20-2-75, బ్లాక్ నెం 11 సమీపంలో ఉన్న 156 చదరపు గజాల ఖాళీ స్థలాన్ని కొనుగోలు చేసి సత్తెనపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెం 58/2015 ఒరిజినల్ పోయినవి.నాక్లైయింట్ ద్విచక్ర వాహనంపై దూళ్ళిపాళ్ళ నుండి సత్తెనపల్లి వస్తుండగా మార్గమధ్యంలో సదరు స్థలానికి సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. దస్తావేజులు ఎవరికైన దొరికిన ఎడల ఈ క్రింది చిరునామాకు తెలియపరచగలరు.

ఇట్లు
అంకాళ్ళ వెంకటేశ్వర్లు
న్యాయవాది, సత్తెనపల్లి
9059787848

వేలం ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి, తెనాలి వారి కోర్టులో
E.P. No. 4/2022 O.S. No. 245/2019

చందు కోటేశ్వరరావు .... డి.హెచ్.ఆర్.
వర్సెస్
చందు ప్రసాదరావు ... జె.డి.ఆర్.

పై నెంబరు E.P. No. 4/2022 లో యిస్తీహారు జారీ కాబడి జప్తు ఖాయమైన జెడిఆర్ తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారి యెదుట ది. 20-10-2023న ఉదయం 10-30 గం.ల లగాయతు వేలం వేయబడును. కావలసిన వారు పాటలో పాల్గొని పాడుకొనవచ్చును. ఇతర వివరములు శ్రీ కోర్టు నాజరు గారి వద్ద గాని, లేదా డిహెచ్ఆర్ న్యాయవాది గారి వద్ద గాని తెలుసుకొన వలెను.

షెడ్యూల్

Guntur District, Tenali Regn. Dist, Kollipara SRO, Kollipara Mandal, Chemudubadu Gram panchayat area Chemudubadu Village. D.No. 177 an extent of Ac. 8-06 Cents bounded by
East : Buthumalli Kalva-Kollipara Channel
South : Chandu Srinivasarao Property.
West : Chandu Venktramaiah Property.
North : Irrigation Channel
with in the boundaries an extent of Ac. 1-79 3/4 cents or 0-724 hectors of seri wet Land.
DHR Value : Rs.10,00,000/-
Amin Value : Rs. 4,73,507/-
Proclamation and Sale : 20-10-2023
Further Hearing : 26-10-2023
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

తాడిబోయిన శ్రీనివాసరావు,
డిహెచ్ఆర్ తరపు న్యాయవాది,
తెనాలి. సెల్ : 9848363744.

IN THE JUNIOR CIVIL JUDGE PIDUGURALLA COURT
I.A. No. 384/2022 in OS No. 209/2022

బిట్వీన్ :
కొత్త శ్యామ్‌సుందర్ ... పిటీషనర్ / ప్లెయింటిఫ్
అండ్
ఆకుల లక్ష్మి అండ్ 3 అదర్స్
... రెస్పాండెంట్స్ / డిఫెండెంట్స్
ఆర్2) ఆకుల మహాలక్ష్మి
ఆర్3) ఆకుల మహేష్
ఆర్4) ఆకుల జాహ్నవి

పై దావాలో ప్రతివాదులైన (R2 to R4 or D2 to D4) కు పలుమార్లు పై కోర్టు ద్వారా మరియు రిజిష్టరు పోస్టు ద్వారా పలుమార్లు నోటీసులు, సమన్లు పంపిననూ ప్రతివాదులు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక పై కోర్టువారు ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా దావా నోటీసు అందజేయవలసినదిగా ఆర్డర్ వేసినారు. కేనుక తేది.20-11-2023న (R2, R3, R4 / D2, D3, D4)ఉదయం 10-30 గం.లకు పై కోర్టుకు మీరుగానీ, మీ అడ్వకేట్ గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల సదరు దావాను మీ పరోక్షంగా తీర్మానించబడును.

ఇట్లు
పి.చంద్రకళ,
అడ్వకేటు, పిడుగురాళ్ల.
సెల్ : 9440668769

IN THE COURT OF HON'BLE XXVI ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD
O.P.NO. 397 of 2021

Between:
B.Srikanth ...Petitioner
AND
N.Venkata Ravindra and others ...Respondents

To,
N.Venkata Ravindra S/o,N.Hanumanth Rao, R/o, H.No:4-5-27/63/A, 3/5 Line, Vidya Nagar, Guntur District (A.P)-522007 ...Respondent No.1

Take notice that the above petitioner had filed the above case against you for grant of compensation for the injuries sustained by me in motor accident and the case is posted to **09-10-2023** at **10-30** AM for your appearance and counter. If you fail to appear before this Hon'ble Court on specified date and time either in person or through an advocate, else the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)
M. RAJESH KHANNA
Advocate
Off: Flat No. 226, Jamuna Towers,
H.No. 16-2-146/14/3,
Malakpet, Hyderabad-500036,
Cell:9848260446
Counsel for the petitioner





రంగు రాళ్ల కోసం వెదుకులాట

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రంగు రాళ్లు, వజ్రాలు ఉన్నాయంటూ నరసరావుపేట మండలంలోని కేసానుపల్లికి జనం తరలివస్తున్నారు. గ్రామ పరిధిలోని నరసరావుపేట-చిలకలూరిపేట రోడ్డు పక్కన ఓ వెంచర్‌లో ఉన్న మట్టిలో వెతుకులాట ప్రారంభించారు. సమీప గ్రామాలతోపాటు గుంటూరు నుండి కూడా పలువురు భోజనాల క్యారేజీలు తెచ్చుకుని మరీ వచ్చి ఎండనూ లెక్కచేయకుండా వెదుకుతూనే ఉన్నారు. వెతుకులాడే వారిలో విద్యావంతులూ ఉండడం గమనార్హం. మరోవైపు వెతుకులాట ప్రదేశంలో తినుబండారాల విక్రయమూ జోరుగా సాగుతోంది. సత్తెనపల్లి మండలంలోనూ కొద్ది రోజుల కిందట ఇదే తరహాలో వెదుకులాడిన విషయం తెలిసిందే.

రాజుపాలెంలో నేడు జగనన్నకు చెబుదాం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమాన్ని మండల కేంద్రమైన రాజుపాలెంలో బుధవారం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. రాజుపాలెం, నకరికల్లు, మండలాల ప్రజలతోపాటు సత్తెనపల్లి నియోజకవర్గంలో పరిధిలోని ప్రజలు తమ సమస్యలను విన్నవించొచ్చని సూచించారు. ఉదయం 10 గంటలకు స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ హాజరవుతారని తెలిపారు.



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎల్.శివశంకర్

జల్‌జీవన్ మిషన్‌లో జిల్లాను ముందు నిలపాలి

పనులపై అధికారులతో సమీక్షలో పల్నాడు కలెక్టర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

జలజీవన్ మిషన్ పనుల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. గ్రామీణ నీటి సరఫరా అధికారులతో నరసరావుపేట కలెక్టరేట్‌లోని ఎస్ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ మంగళవారం సమీక్షించారు. జిల్లాలో రెండు విడతలుగా 1055 పనులు మంజూరవగా, అందులో 300 పనులు మాత్రమే పురోగతిలో ఉన్నాయని, వీటిల్లోనూ 178 పనులు పూర్తి కాగా, 88 పనులు వివిధ దశలలో ఉన్నాయని చెప్పారు. 34 ఇంకా మొదలు కాలేదని, వాటిని త్వరగా ప్రారంభించాలని చెప్పారు. నియోజకవర్గాల వారీగా పనుల పురోగతిని గ్రామీణ నీటిపారుదల శాఖ డిఇలను అడిగారు. మిగిలిన 755 పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలన్నారు. బిల్లులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి మంజూరయ్యేలా చూడాలని సూచించారు. సమస్యలేమైనా ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. సమీక్షలో గ్రామీణ నీటి పారుదల శాఖ ఎస్ఇ సురేష్, డిఇలు, ఎఇలు పాల్గొన్నారు.

రైతులను చంపిన వారిపై చర్యలేవి?

- రైతు ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- బ్లాక్‌డే నిరసన ర్యాలీల్లో రైతు, కార్మిక సంఘాలు, వామపక్ష పార్టీలు డిమాండ్





ప్రజాశక్తి - పల్నాడు జిల్లా విలేకర్లు

వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఉద్యమంలో భాగంగా ఉత్తర్‌ప్రదేశ్‌లోని లంఖింపూర్‌ఖేరీలో శాంతియుతంగా నిరసన ర్యాలీ చేస్తున్న వారిపైకి జీపును నడిపి నలుగురి మృతికి కారణమైన కేంద్రమ మంత్రి అజయ్‌కుమార్ మిశ్రా కుమారుడు ఆశిష్ మిత్రకు ఉరిశిక్ష వేయాలని, మంత్రిని బర్తరఫ్ చేయాలని రైతు, కౌలు రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంయుక్త కిసాన్ మోర్చ, కేంద్ర కార్మిక సంఘాల దేశవ్యాప్త పిలుపులో భాగంగా పల్నాడు జిల్లాలోని పలు ప్రాంతాల్లో మంగళవారం కార్మిక, రైతు సంఘాల, వామపక్షాల ఆధ్వర్యంలో బ్లాక్‌డే ప్రదర్శనలు నిర్వహించారు. అధికారులకు వినతిపత్రాలు ఇచ్చారు. ఇందులో భాగంగా పల్నాడు జిల్లా కేంద్రమైన **నరసరావుపేట**లోని మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి ధర్నా చౌక్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ ఢిల్లీలో రైతు ఉద్యమం సందర్భంగా రైతులపై కేంద్ర ప్రభుత్వం పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లుగా కుదించి కార్మికుల హక్కులను యాజమాన్యాలకు తాకట్టు పెట్టారని మండిపడ్డారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ రెండేళ్ల క్రితం నల్ల చట్టాలకు వ్యతిరేకంగా శాంతియుతంగా ఢిల్లీ సరిహద్దుల్లో సుదీర్ఘంగా సాగిన పోరాటంలో 700 మంది రైతులు చనిపోయారని, ఆయా కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కార్మిక, రైతు సంఘాల పైన పెట్టిన అక్రమ కేసులను తొలగిస్తామని పార్లమెంట్ సాక్షిగా చెప్పిన ప్రధాని మోడీ ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి మాట్లాడుతూ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరసనలో వివిధ సంఘాల నాయకులు సిలార్ మసూద్, సుభాష్ చంద్రబోస్, మస్తాన్‌వలి, రెడ్ బాష, బి.శ్రీనివాసరావు, యు.రంగయ్య, వి.వెంకట్, డి.వరహాలు, అంకమ్మరావు, రమణయ్య, మస్తాన్, పి.వెంకటేశ్వర్లు, మల్లికార్జున పాల్గొన్నారు. మండల కేంద్రమైన **యడ్లపాడు**లోని జాతీయ రహదారి సెంటర్‌లో నిరసన తెలిపారు. కౌలురైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి వై.రాధాకృష్ణ మాట్లాడారు. వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకుందని, దీన్ని తిప్పికొట్టాలని అన్నారు. ఢిల్లీ ఉద్యమం విరమణ సందర్భంగా రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ టి.కోటేశ్వరరావు, రైతు నాయకులు జె.శంకరరావు, పి.పుల్లారావు, సిహెచ్ గురుస్వామి, డి.సాంబశివరావు, పి.సుబ్బారావు, ఎన్.కాళిదాసు పాల్గొన్నారు. **సత్తెనపల్లిలో** ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేశారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద డివైఎఫ్ఐ నాయకులు పి.మహేష్ అధ్యక్షతన సభ నిర్వహించారు. సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక అరాచక పాలన సాగుతోందని, ప్రశ్నించిన వారిపై దాడులు అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఢిల్లీలో రైతు ఉద్యమం సందర్భంగా రైతులకు ప్రధాని మోడీ రాతపూర్వకంగా ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అన్ని వర్గాల ప్రజానీకంపై దాడులు ముమ్మరం చేశారని, అభ్యుదయ కవులు, మేధావులు, రచయితలు వంటి వారిపై కూడా దాడులు హత్యలు చేస్తున్నారని అన్నారు. ఈ విధానాలను ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని, లేకుంటే రాబోయే కాలంలో పరిస్థితులు చాలా దారుణంగా ఉంటాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు డి.విమల, జి.రజిని, జి.మల్లేశ్వరి, ఎ.వీరబ్రహ్మం, జి.బాలకృష్ణ, కె.శివదుర్గారావు, పి.సూర్య ప్రకాశరావు, షేక్ సాయిబా, సైదులు, ఎం.వెంకట నారాయణ, జె.రాజ్ కుమార్, పి.ప్రభాకర్, జి.సుసులోవ్, ఎ.ప్రసాదరావు, ఆర్.పురుషోత్తం, ఎం.హరిపోతురాజు పాల్గొన్నారు. **పిడుగురాళ్ల** పట్టణంలోని బ్యాంక్ సెంటర్ నుండి హైలాండ్ సెంటర్ వరకు భారీర్యాలీ చేశారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడారు. ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని కోరారు. రైతు కూలీ సంఘం నాయకులు ఎన్.రాంబాబు మాట్లాడుతూ లఖింపూర్ ఖేరీలో కేంద్ర మంత్రి కుమారుడు రైతులను కారుతో తొక్కించారని, ఆ ఘటనలో ముగ్గురు రైతులు ఒక జర్నలిస్టు చనిపోయారని గుర్తు చేశారు. అయినా అతన్ని అరెస్టు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో నాయకులు బి.నాగేశ్వరరావు, రామయ్య, భూలక్ష్మి, వెంకటకృష్ణ, కె.చెన్నయ్య, అనిల్, వెంకటేశ్వర్లు, సైదా, లక్ష్మయ్య పాల్గొన్నారు. **చిలకలూరిపేట** పట్టణంలోని ఎన్ఆర్‌టి సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ, సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నాయకులు ఎన్.రామసుబ్బాయమ్మ, బి.శంకరరావు, ఎస్.లూథర్, ఎస్.బాబు, రాజశేఖర్, టి.ప్రతాప్‌రెడ్డి, ఎం.విల్సన్, టి.బాబురావు, షేక్ సుభాని, లలితకుమారి, శివ, బి.భగత్‌సింగ్, ఎ.రామకృష్ణ, యోగయ్య పాల్గొన్నారు. మండల కేంద్రమైన **నకరికల్లు**లోని పంచాయతి కార్యాలయం వద్ద నల్లజెండాలతో నిరసన ప్రదర్శన చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.లక్ష్మీశ్వర్‌రెడ్డి, పిడిఎం జిల్లా నాయకులు మస్తాన్‌వలి, గిరిజన సంఘం నాయకులు కోటా నాయక్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు జి.బాల మాట్లాడారు. వివిధ సంఘాల నాయకులు జి.చిన్ని, జి.పిచ్చారావు, లాల, జి.ఏడుకొండలు, జి.కుమారి పాల్గొన్నారు. **వినుకొండ** పట్టణంలో రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. నాయకులు సురేష్ రాజా, శివరామకృష్ణ, కె.హనుమంతరెడ్డి, బి.వెంకటేశ్వర్లు, బి.కోటయ్య, మునివెంకటేశ్వర్లు, నాసర్‌బి, సత్యనారాయణ పాల్గొన్నారు. **మాచర్ల** బస్టాండ్ సెంటర్‌లో నిరసన తెలిపారు. సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ శాంతియుత ప్రద్శన చేస్తున్న వారిపై వాహనాన్ని నడిపి నలుగురు మృతికి కారణమైన రోజునే బ్లాక్ డేగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నాయకులు బి.మహేష్, వెంకటరత్నం, వి.వెంకట్రావు పాల్గొన్నారు. **ముప్పాళ్ల** మండలంలోని మాదలలో సిపిఎం ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించారు. మండల కార్యదర్శి జి.బాలకృష్ణ మాట్లాడారు. నాయకులు కె.సాంబశివరావు, ఎం.వెంకటరెడ్డి, జి.జాలయ్య, పి.సైదాఖాన్, కె.నాగేశ్వరరావు, టి.బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. మండల కేంద్రమైన **రొంపిచర్లలో** బ్లాక్ డే నిర్వహించారు. స్థానిక చెరువు కట్ట సెంటర్ నుంచి ప్రదర్శనగా తహసీల్దార్ కార్యాలయం వరకు వెళ్లి తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామారావు మాట్లాడారు. వివిధ సంఘాల నాయకులు బి.నాగేశ్వరరావు, ఎస్.వెంకటేశ్వరరాజు, పాపారావు, యాకోబు, ఐ.కోటేశ్వరరావు పాల్గొన్నారు.















మోడీని గద్దె దించితేనే హక్కులకు రక్షణ

బ్లాక్‌డే నిరసనల్లో రైతు, కార్మిక సంఘాల పిలుపు

ప్రజాశక్తి-గుంటూరు

ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా ఉత్తరప్రదేశ్‌లోని, లఖింపూర్ కేరీలో శాంతియుతంగా ర్యాలీ చేస్తున్న రైతులపై అత్యంత క్రూరంగా జీపు నడిపి, ముగ్గురు రైతులు, ఒక జర్నలిస్టు మృతికి కారణమైన కేంద్రం హోం శాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా కుమారుడిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం స్థానిక శంకర్‌విలాస్ సెంటర్‌లో బ్లాక్ డే నిర్వహించారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ నిరసనలో ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వి.రాధాకష్ణమూర్తి, సిఐటియు జిల్లా కార్యదర్శి వై.నేతాజి, రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఉల్లిగడ్డ నాగేశ్వరరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు, రైతు రక్షణ వేదిక నాయకులు,విశ్రాంతి సీనియర్ శాస్త్రవేత్త యన్. వేణుగోపాల్ రావు, జాతీయ రైతు కూలీ సంఘం కార్యదర్శి వేల్పూరి నరసింహారావు తదితరులు ప్రసంగించారు. ఢిల్లీ రైతు ఉద్యమంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని ఒక్కటీ అమలు చేయకపోగా, లఖింపూరి కేసులో నిందితులపై చర్యలు తీసుకోలేదన్నారు. కేంద్ర మంత్రిని బర్తరఫ్ చేయాలని, ఆయన కుమారుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరణించిన వారికి ఎక్స్‌గ్రేషియా అందించాలని, పోరాటంలో పాల్గొన్న వారిపై మోపిన కేసులు ఎత్తివేయాలన్నారు.వ్యవసాయ నల్ల చట్టాలు రద్దు చేసినప్పటికీ, వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేలా సబ్సిడీలు తగ్గించడం, మద్దతు ధర చట్టం చేయకపోవడం, నాలుగు లేబర్ కోడలు తీసుకొచ్చి కార్మిక హక్కులను హరించటం, విద్యుత్ చార్జీలు పెంచి వ్యవసారంగానికి విద్యుత్ మీటర్లు పెట్టి పరిశ్రమలుకు, గహాలకు విపరీతంగా చార్జీలు పెంచడం ,పెట్రో, డీజిల్ , గ్యాస్ రేట్లు పెంచి ప్రజలపై భారాలు వేసి, దేశ ప్రజలను అష్ట కష్టాలు పెడుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని పిలుపునిచ్చారు.రైతు, కార్మిక, ప్రజల హక్కుల కోసం ఢిల్లీ ఉద్యమం తరహాలో మరో ఉద్యమం తప్పదని అన్నారు. కార్యక్రమంలో ఏరువాక రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి పాటిబండ్ల కోటేశ్వరరావు, కిసాన్ ఫెడరేషన్ జిల్లా నాయకులు బండారి శ్రీనివాసరావు, రైతు, కార్మిక నాయకులు పచ్చల శివాజీ, ఏ .అరుణ్ కుమార్, రంగస్వామి, నలినీ కాంత్, కోటయ్య,బి.లక్మణ రావు, రంగా ,జె.చైతన్య, సత్యనారాయణ, పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.


ఉండవల్లి సెంటర్‌లో


మంగళగిరిలో


పెదకాకానిలో


దుగ్గిరాలలో


తెనాలిలో



ఫిరంగిపురంలో



తాడికొండలో

ప్రజాశక్తి-తాడేపల్లి : రాజ్యాంగ రూపొందించిన చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కి ప్రజల హక్కులను కాలరాస్తుందని రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లో లఖింపూర్ ఘటన బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం ఉండవల్లి సెంటర్‌లో నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ ఉద్దేశపూర్వకంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి అజయ్‌కుమార్ కారుతో ఢీకొట్టి ముగ్గురు రైతుల మరణానికి కారణమయ్యాడని విమర్శించారు. ఈ కేసులో కేంద్ర ప్రభుత్వం అసలైన దోషులకు కొమ్ము కాస్తుందని విమర్శించారు. మంత్రిని కేంద్ర మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. చట్టాలను తనకు అనుకూలంగా మార్చుకుని బిజెపి నాయకులు సామాన్య ప్రజలు, రైతులపై విరుచుకు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. లఖింపూర్ మృతులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి, కాట్రగడ్డ శివరామకృష్ణయ్య, కాజ వెంకటేశ్వరరావు, ఎం.శ్రీనివాసరెడ్డి, ఎం.పకీరయ్య, నాగేశ్వరరావు, పి.గిరిజ, ప్రకాశరావు, ఈమని రామారావు, బి.గోపాల్‌రెడ్డి, సంసోన్, వై.బర్నబస్, డి.యోహాన్ పాల్గొన్నారు.


ప్రజాశక్తి - దుగ్గిరాల : మండలం చిలువురూలో నిరసన తెలిపారు. కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి మన్నవ నాగ మల్లేశ్వరరావు, నాయకులు మురళి మాట్లాడారు. జి.బాలచంద్రుడు, బిక్షాలు, కె.చక్రవర్తి, కె.సుబ్బారావు, కె.బాబురావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి : లఖింపూర్ ఘటనలో ముగ్గురు రైతులు, ఒక విలేకరి మరణానికి కారణమైన కేంద్రహోమ్ శాఖ సహాయ మంత్రి కుమారుడిని అరెస్ట్ చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి, రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బొల్లిముంత సాంబశివరావు డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు పట్టణంలో వామపక్ష, రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని, 2020 విద్యుత్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కె.బాబుప్రసాద్, షేక్ హుస్సేన్‌వలి, ముద్దన సాంబశివరావు, కె.భాస్కరచంద్, టి.బాలస్వామి, ఎం.కిరణ్‌బాబు, పాశం వెంకటేష్, కె.రవితేజ, బిళ్ళా రాజేష్, టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి పాత బస్టాండ్ కూడలి వద్ద బ్లాక్ డే నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో రైతు సంఘం ఏరియా కార్యదర్శి వై వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు ఏ ప్రభాకర్ , సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందం బ్రహ్మేశ్వరరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ,రైతు సంఘం సీనియర్ నాయకులు గుంటక సాంబిరెడ్డి, జవ్వాది సాంబశివరావు, బత్తూరి మోహనరావు, సిపిఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, షేక్ మదీనా, బుర్ల శ్రీనివాసరావు, పంతగాని మరియదాసు, ఆళ్ళమూడి హనోక్ బాబు, పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ : తాడికొండ బస్టాండ్ వద్ద రైతు సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ ప్రసంగించారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు కనగాల పూర్ణచంద్రరావు, చింతల భాస్కర రావు, ఇమ్మడి రామారావు, బాణావత్ భద్రయ్య, కొల్లి రంగా రెడ్డి, ముప్పాళ శివ శంకర్, పిచ్చయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు: మండల కేంద్రమైన మేడికొండూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద కౌలు రైతులు, రైతులు సంయుక్తంగా బ్లాక్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమాన్ని ఉద్దేశించి కౌలు రైతు సంఘం నాయకులు బొట్ల రామకృష్ణ ప్రసంగించారు. అనంతరం మేడికొండూరు తహశీల్దార్ శ్రీనివాస శాస్త్రికి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సి ఐ టియు మండల అధ్యక్షుడు ఎస్ ఎం భాష, యన్ శివ మోహన్, పోక అమరయ్య తదితరులు పాల్గొన్నారు.


మేడికొండూరులో

ప్రజాశక్తి - ఫిరంగిపురం: ఫిరంగిపురం నిరసనలో సిఐటియు మండల కార్యదర్శి ఎస్.ఎం వలి, అబ్రహం, ఓర్సు బాలయ్య, శ్రావణ్, సునీత తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్ : పెదకాకాని సెంటర్ లో బ్లాక్ డే నిర్వహించారు , ఈ కార్యక్రమానికి మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి అధ్యక్షత వహించగా పొన్నూరు నియోజకవర్గ ఏఐటీయూసీ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, గుంటూరు జిల్లా సిఐటియు కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడారు. కార్యక్రమంలో అగ్రిగోల్డ్ జిల్లా కార్యదర్శి కేతినేని అగస్టీన్,ఆర్.బాబురావు, సిహెచ్.విజయలక్ష్మి, కోటిపల్లి సత్యనారాయణ,వి.శివయ్య, నీలాంబరం, బాబురావు, బాలయ్య,మోహన్ పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష శిబిరాలను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం గుంటూరు రూరల్ మండలం చినపలకలూరు, గుంటూరు పట్టణంలోని బొంగరాలబీడులో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాలను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పరిశీలించారు. క్యాంపులకు వచ్చిన ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి సమ్యలను తెలుసుకున్నారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. చినపలకలూరు వైద్య శిబిరంలో 122 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, వీరిలో శస్త్ర చికిత్స కోసం ఆరుగురిని రిఫరల్ ఆసుపత్రికి పంపడం జరుగుతుందని, 44 మందికి కంటి అద్దాలు అవసరం అని, మిగిలిన వారికి అవసరమైన మందులు అందివ్వడం జరుగుతుందని వైద్యులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. కంటి అద్దాలు అవసరమైన వారికి కలెక్టర్ స్వయంగా వాటిని అందించారు. బొంగరాల బీడులో జరిగిన క్యాంపును పరిశీలించిన కలెక్టర్ మాట్లాడుతూ హౌస్ సర్వేలో నమోదు కాని వారిని సైతం వైద్యశిబిరంలో ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్ చేసి ల్యాబ్ పరీక్షలు నిర్వహించి వైద్యసేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శ్రావణబాబు , గుంటూరు రూరల్ మండల స్పెషల్ ఆఫీసర్ ఏపీ ఎంఐపీ పీడీ వజ్రశ్రీ , యంపీడీఓ ఆదినారాయణ , జెడ్పీటీసీ టి.సుబ్బారావు పాల్గొన్నారు.



30న ఆశా వర్కర్ల చలోఢిల్లీ

ప్రజాశక్తి-గుంటూరు

ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి, కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుటీ, పెన్షన్ తదితర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ అక్టోబర్ 30న ఢిల్లీలో జరిగే ఆశా వర్కర్ల మహాధర్నాలో జిల్లాలోని ఆశా వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ పిలుపునిచ్చారు. మంగళవారం వట్టిచెరుకూరు మండలం, ముట్లూరు పిహెచ్‌సి వద్ద జరిగిన ఆశా వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఆశా వర్కర్లకు ఎంత అత్యవసం అయినా సెలవులకు కూడా నోచుకోవట్లేదన్నారు. చాలీ చాలని జీతాలు ఇస్తూ, మరో పక్క ప్రభుత్వం ఆశాలకు సంక్షేమ పథకాలు ఏవి వర్తింప చేయకుండా రద్దు చేయటం అన్యాయమన్నారు. పదవ తరగతి విద్యార్హత కూడా లేని ఆశ వర్కర్లతో ఆధునిక సెల్ ఫోన్ల మీద పనిచేయాలని ఒత్తిడి చేస్తున్నారని, ఆ విధంగా పనిచేయలేని వారిని మాను కొమ్మని వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. ఆశ వర్కర్లను తన ఏరియా దాటి ఇతర గ్రామాల్లో కూడా విధులు కేటాయిస్తున్నారని, అలాంటి సందర్భాల్లో టీఏ, డీఏలు ఇవ్వట్లేదన్నారు. వచ్చే జీతం డబ్బులు టిఎ, డిఎలకు వెళితో కుటుంబాను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. సిఐటియు వట్టిచెరుకూరు మండలం ప్రధాన కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ మండలంలోని అన్ని రంగాల ఉద్యోగులు కార్మికులు ఐకమత్యంతో పోరాడి తమ సమస్యలు పరిష్కరించుకోవాలని అన్నారు సమావేశంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు నాగలక్ష్మి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భువనేశ్వరికి రాజధాని రైతుల సంఘీభావం

ప్రజాశక్తి - తుళ్ళూరు



భువనేశ్వరికి రాజధాని రైతులు సంఘీ భావం తెలిపారు.రైతులు, మహిళలు,రైతు కూలీలు మంగళవారం ఉదయం రాజధాని గ్రామాల నుంచి ఉదయం బస్సుల్లో రాజమ హేంద్రవరం బాట పట్టారు.భువనమ్మ కు తోడుగా అంటూ వెళుతున్న రైతులు, మహిళలు, రైతు కూలీలకు వీరవల్లి చెక్ పోస్ట్ వద్ద పోలీ సులు అడ్డుకున్నారు. బస్సు ముందుకు వెళ్ళడానికి అనుమతి లేదని, పై అధికారుల నుంచి తమకు ఆదేశాలున్నాయని అన్నారు. తహ సీల్దార్ దగ్గర నుంచి అనుమతి తెచ్చుకోవాలని అనడంతో రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. మేమేమైనా తీవ్ర వాదులమా.. రాజధానికి భూములు ఇవ్వడమే మేము చేసిన నేరమా..అని ప్రశ్నించారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా భువనేశ్వరి దగ్గరకు వెళ్లి తీరుతామని భీష్మించారు.దీంతో పోలీసులు వెనక్కి తగ్గడంతో రైతులు భువనేశ్వరి వద్దకు చేరుకొని సంఘీభావం తెలిపారు.

చిత్రలేఖనంలో విజేతలు వీరే..

- 8వ తేదీన బహుమతుల ప్రదానోత్సవం
- వివరాలు వెల్లడించిన పల్నాడు విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు



పోటీల్లో భాగంగా సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో ప్రథమ బహుమతి పొందిన చిత్రాలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

గాంధీ జయంతి సందర్భంగా నరసరావుపేటలోని పల్నాడు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో విజేతల వివరాలను నిర్వాహకులు మంగళవారం వెల్లడించారు. విజ్ఞాన కేంద్రం కన్వీనర్ షేక్ మస్తాన్‌వలి, పోటీల నిర్వాహకులు కట్టా కోటేశ్వరరావు విలేకర్లతో మాట్లాడారు. సబ్ జూనియర్స్ (3, 4, 5 తరగతులు) విభాగంలో వి.శరణ్య సాయి, కె.వేద, కె.మనస్విని ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందారన్నారు. జూనియర్ (6, 7, 8 తరగతులు) విభాగంలో శ్రీదీక్ష కేసాని, డి.యశ్వంత్, బి.పావని దుర్గ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు, సీనియర్ (9, 10 తరగతుల) విభాగంలో ఎం.శ్యామ్ కుమార్, జి.నరేంద్ర, బి.క్రినో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారని వివరించారు. వీరితోపాటు ప్రతి విభాగంలోనూ కన్సోలేషన్ బహుమతులను ఇవ్వనున్నట్లు చెప్పారు. పాల్గొన్న అందరికీ ప్రశంసా పత్రం ఇస్తామన్నారు. బహుమతుల ప్రదానోత్సవం ఈ నెల 8న ఆదివారం సాయంత్రం 4 గంటలకు స్థానిక ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ ఆవరణలో నిర్వహిస్తామని, కార్యక్రమానికి ప్రముఖులు హాజరవుతారని తెలిపారు.

పోటీలకు నరసరావుపేట ప్రాంతంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 1300 మంది రిజిస్టర్ నమోదు చేసుకోగా 1100 మంది పాల్గొన్నారని చెప్పారు. పోటీల నిర్వహణలో 60 మంది ఉపాధ్యాయులు పరిశీలకులుగా వ్యవహరించారని తెలిపారు కార్యక్రమంలో జిసిడిఒ డి.రేవతి, ప్రధానోపాధ్యాయుల సంఘం మాజీ గౌరవాధ్యక్షులు ఎం.ఎస్.ఆర్.కె ప్రసాద్, ప్రధానోపాధ్యాయుల సంఘం నాయకులు బి.ఎం.సుభాని ముఖ్య అతిథులుగా పాల్గొన్నారని, న్యాయనిర్ణేతలుగా ప్రముఖ ఆర్టిస్టులు జింకా రామారావు (సత్తెనపల్లి), పి.ప్రసాద్ (వినుకొండ), అష్రఫ్ అలీ (పల్నాడు కళాక్షేత్రం కోశాధికారి, నరసరావుపేట), స్థానిక ఉపాధ్యాయులు పి.తిరుమలలక్ష్మి, వేదాంతం రాంబాబు, ధారల నాగేశ్వరాచారి వ్యవహరించారని, పోటీలను ఎం.మోహనరావు, ఎం.సాంబశివరావు, ఎ.భాగేశ్వరిదేవి, కె.హనుమయ్య, కరీముల్లా, జీఎస్ఆర్ పర్యవేక్షించారని వివరించారు. విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తిని వెలికి తీయటానికి ఇటువంటి పోటీలు దోహదం చేస్తాయని, నేటి విద్యా విధానం కేవలం పరీక్షలు,ర్యాంకులు, చదువుల వరకే పరిమితం అవ్వడం వల్ల విద్యార్థుల్లో ఉన్న అనేక నైపుణ్యాలు వెలికి రాకుండా పోతున్నాయని చెప్పారు. పల్నాడు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులలో నైపుణ్యాలను వెలికి తీయటానికి, అభ్యుదయ భావాలను రేకెత్తించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. దీని కొనసాగింపుగా నవంబర్‌లో పెద్ద ఎత్తున పల్నాడు బాలోత్సవాలు జిల్లా స్థాయిలో నిర్వహించబోతున్నట్లు వెల్లడించారు.



కోడిగుడ్లను పరిశీలిస్తున్న డిప్యూటీ డిఇఒ వేణుగోపాలరావు

చదువులో వెనుకబడిన వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ

ఇస్సపాలెం జెడ్‌పి పాఠశాల పరిశీలనలో డిప్యూటీ డిఇఒ సూచన

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నరసరావుపేట ఉప విద్యాశాఖ అధికారి కె.వేణుగోపాలరావు అన్నారు. నరసరావుపేట మండలంలోని ఇస్సపాలెం జెడ్‌పి పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించారు. సిలబస్ ఎంతవరకు పూర్తయిందని ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను, నోట్ పుస్తకాలను పరిశీలించారు. నాడు-నేడు కింద పాఠశాలలో చేపట్టిన పనులను సందర్శించి పలు సూచనలు చేశారు. జెడ్‌పి పాఠశాల ఆవరణలో ఉన్న ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పదో తరగతి విద్యార్థులకు బోధన, సిలబస్ అంశాలపై ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. వెనకబడిన విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహించాలని, ఉత్తమ ఫలితాలు సాధనకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు.


శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే

పనులను ప్రతి ఇంటికీ వెళ్లి చెప్పాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - పెదకూరపాడు

వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆ పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు చెప్పారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులోని షాదీఖానాలో 'జగన్‌నే ఎందుకు ఎన్నుకోవాలంటే' అంశంపై కార్యకర్తలు, నాయకులతో ఎమ్మెల్యే మంగళవారం సమావేశమయ్యారు. ప్రభుత్వం చేసిన పనులను ఇంటింటికీ వెళ్లి వివరించాలని చెప్పారు. దీనిపై వీడియోద్వారా వివరించారు.

పేదల ఆరోగ్య రక్షణే ప్రథమ లక్ష్యంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కోరారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులోని జెడ్‌పి పాఠశాలలో మంగళవారం నిర్వహించిన శిబిరాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిబిరంలో 66 రకాల వైద్యపరీక్షలు ఉచితంగా చేస్తారని, ప్రత్యేక నిపుణులు పరీక్షలు చేయడంతోపాటు అవసరమైన వారికి ఇవ్వడానికి 105 రకాల మందులను అందుబాటులో ఉంచారని తెలిపారు. క్లిష్టమైన వైద్యం అవసరమైన వారిని ఆరోగ్యశ్రీ ఆస్పత్రులకు రిఫర్ చేస్తారని తెలిపారు. నియోజకవర్గంలో సుమారు రూ.25 కోట్లతో ప్రభుత్వాస్పత్రులు ఆధునీకరిస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలో హెల్త్ వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి నాణ్యమైన వైద్యసేవలను ఇంటి ముందుకే తెచ్చామన్నారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోనంకిలో సచివాలయ వ్యవస్థ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల



వేడుకల్లో పాల్గొన్న ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

సచివాలయ వ్యవస్థ 4వ ఆవిర్భావ దినోత్సవాలను ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మండలంలోని కోనంకిలో మంగళవారం నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి హాజరై కేక్‌ను కట్ చేశారు. ఎంపీ మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపన లక్ష్యంగా సచివాలయ వ్యవస్థను జగన్‌మోహన్‌రెడ్డి తెచ్చారన్నారు. ఇప్పటికే నాలుగు కోట్లకు పైగా సర్వీసులు ప్రజలకు అందించిందని, మున్ముందు మరింత మందికి సేవ చేయడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని సచివాలయ వ్యవస్థ నేడు దేశానికి ఆదర్శమైందని, ఇతర రాష్ట్రాలోనూ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. కరోనా కాలంలోనూ సచివాలయ ఉద్యోగులు చేసిన కృషి మరువలేనిదన్నారు. షేక్ అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి లక్ష 30 వేల మందికి పైగా శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. రాబోయే రోజుల్లో సచివాలయ వ్యవస్థ మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఎం.వెంకటేశ్వరరెడ్డి, మాజీ జెడ్‌పిటిసి వి.రామిరెడ్డి, నాయకులు, ప్రజాప్రతినిధులు జి.పవన్‌రెడ్డి, మహేష్, ప్రభాకర్, అశోక్, గురవయ్య, రాజశేఖర్, ఉమమహేష్, అయప్పరెడ్డి, లక్ష్మణ, నాగభూషణం, వెంకటరెడ్డి, మల్లేశ్వరి, ఉషారాణి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్

రాజకీయ పార్టీలతో సమావేశం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు తదితర అంశాలపై రాజకీయ పార్టీల సమావేశం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. తహశీల్దార్ జి.సుజాత మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్-2024లో భాగంగా చేపట్టిన కార్యక్రమాలపై వివరించారు. పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ గురించి చర్చించారు. ఈ సందర్భంగా పార్టీల ప్రతినిధులు పలు అంశాలను లేవనెత్తగా తహశీల్దార్ సమాధానమిచ్చారు. సమావేశంలో వివిధ పార్టీల తరుపున షేక్ అజారుద్దీన్, వి.శేషగిరి, వి.అనిల్‌కుమార్, ఎం.విల్సన్‌బాబు, ఎం.రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

పలు అంశాలపై జెసి క్షేత్రస్థాయి పరిశీలన

ప్రజాశక్తి - కారంపూడి

మండలంలోని పేటసన్నిగండ్లలో భూమి రీసర్వే పనులను పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ మంగళవారం పరిశీలించారు. గ్రామ పరిధిలో 4200 ఎకరాల భూమి ఉండగా ఇప్పటి వరకు 2200 ఎకరాల్లో రీసర్వే పూర్తయినట్లు చెప్పారు. మిగతా భూమి రీసర్వేనూ త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం రేషన్ వాహనాల ద్వారా గోదుమ పిండి పంపిణీని పరిశీలించారు. తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వీరలక్ష్మీపురంలో భూ రీసర్వే పూర్తయిందని, రైతులకు భూమి హక్కు పత్రాలు కూడా పంపిణీ చేస్తున్నామని చెప్పారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాచర్ల మండలంలోని కొత్తపల్లిలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జెసి ప్రారంభించారు. అనంతరం స్థానికులకు వైద్యులు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఎంపిపి బి.శ్రీనివాసరావు, ప్రత్యేకాధికారి గబ్రునాయక్, ఎంపిడిఒ సరోజినిదేవి, డిప్యూటీ తహశీల్దార్ వాణి, సర్పంచ్ జయప్రకాష్‌రెడ్డి, ఎంపిటిసి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ వెస్లీ, డాక్టర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

రెంటచింతలలో జెడ్‌పి పాఠశాల అవసరం

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని రెంటాలలో జెడ్‌పి పాఠశాలకు సంబంధించి వివాదాస్పద స్థలాన్ని జెసి పరిశీలించారు 403 సర్వే నంబర్‌లో 2.58 ఎకరాలు ఉండాల్సి ఉండగా కొంత స్థలానికి సంబంధించి వివాదం ఏర్పడి కొందరు కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో పరిశీలనకు వచ్చిన జెసి పాఠశాలలో గదులు కొరతను గమనించారు. 361 సర్వేనంబర్‌లోని గ్రామకంఠం స్థలాన్నీ పరిశీలించారు. అనంతరం డిఇఒ శామ్యూల్‌కు ఫోన్ చేసి మండల కేంద్రమైన రెంటచింతలలోనూ జెడ్‌పి పాఠశాల ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. అనంతరం మెట్టుగుడుపాడులో భూముల రీసర్వేను పరిశీలించారు. జెసి వెంట తహశీల్దార్ పుల్లారావు, విఆర్ఒ నాసరయ్య, హెచ్ఎం సాగర్‌బాబు, సర్వేయర్ రాజమోహన్ ఉన్నారు.


కారంపూడిలో గోదుమ పిండి సరఫరాను పరిశీలిస్తున్న జెసి శ్యామ్‌ప్రసాద్

రోడ్డును ఆక్రమించి వాహనాల పార్కింగ్

చోద్యం చూస్తున్న పోలీసులు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణ పరిధిలో ట్రాఫిక్ సమస్య పెచ్చు మీరుతోంది. గౌతమ బుద్ధ రోడ్డును విస్తరించినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోగా మరింత తీవ్రమైనట్లుగా తెలుస్తోంది. దీనికి ప్రధాన కారణం వాహనదారులు ఇష్టారాజ్యంగా పార్కింగ్ చేయటం ఫలితంగా రోడ్డు సగానికి ఆక్రమణకు గురవుతోంది. మంగళవారం పాత బస్టాండ్ సెంటర్ లోని సూర్య బార్ వద్ద కొందరు తమ ద్విచక్ర వాహనాలను రహదారి మధ్యలో పార్క్ చేశారు. దీంతో ఇతర వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. ఇదే సమయంలో ఇటుక పోలీసు రక్షక్ వాహనం వెళ్తున్నప్పటికీ ద్విచక్ర వాహనాలను రహదారికి అడ్డుగా తీసి వేయించ లేదు. నో పార్కింగ్ జోన్లో వాహనాలను నిలుపుదల చేసినా, ప్రజల రాకపోకలకు ఆటంకం కలిగించినా జరిమానా తప్పదు చర్యలు తప్పవు అంటూ పోలీసులు చేసే ప్రకటనలు మాటలకే పరిమితం అవుతున్నట్లుగా తెలుస్తోంది. ఇదే అదునుగా భావించి పలువురు వాహనదారులు ఇష్టారాజ్యంగా రహదారిని ఆక్రమించేస్తున్నారు ట్రాఫిక్ సమస్యను సష్టిస్తున్నారు.గౌతమ్ బుద్ధ రోడ్డుపై కొత్త బస్టాండ్ సెంటర్, నగరపాలక సంస్థ కార్యాలయం, అంబేద్కర్ సెంటర్ లలో రోడ్డుకు అడ్డుగా వాహనాలను నిలుపుదల చేయటం పరిపాటిగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను పార్కింగ్ చేసి ట్రాఫిక్ సమస్యను సష్టించే వారిపై ఇప్పటికైనా పోలీసులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.









భూపాల్‌రెడ్డిని సత్కరిస్తున్న వజ్రాల రామలింగాచారి

భూపాల్‌రెడ్డికి సత్కారం

ప్రజాశక్తి-తెనాలి

తెలంగాణా రాష్ట్రం చిట్యాలలో మహాత్మాగాంధి దేవాలయం నిర్మించి 20 ఏళ్ళుగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఐఆర్ఎస్ అధికారి ఎం.భూపాల్‌రెడ్డిని పట్టణానికి చెందిన మహాత్మాగాంధీ సేవాశాంతి ఆశ్రమం నిర్వాహకులు వజ్రాల రామలిం గాచారి సత్కరించారు. గాంధీ జయంతి సందర్భంగా హిందీ ప్రేమమండలిలో సోమవారం నిర్వహించిన బోయపాటి గురుపీఠ పురస్కార ప్రధానోత్సవంలో పాల్గొనేందుకు భూపాల్‌రెడ్డి తెనాలి వచ్చారు. ఆయనను ఆశ్రమానికి ఆహ్వానించి, సత్కరించిన సందర్భ:గా వజ్రాల మట్లాడుతూ 20 ఏళ్లుగా భూపాల్‌రెడ్డి వృద్ధులకు ఉచిత భోజనం, వసతి కల్పిస్తూ, వైద్య సేవలు కూడా అందిస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ లైఫ్ టైమ్ ఎచీవ్‌మెంట్ పురస్కారంతో భూపాల్‌రెడ్డిని సత్కరించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు పాల్గొన్నారు.



బందోబస్తు విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

శిక్షణా తరగతులు ప్రారంభించిన అడిషనల్ ఎస్పీ సుప్రజ

ప్రజాశక్తి - గుంటూరు సిటీ

గుంటూరు జిల్లా అడిషనల్ ఎస్పీ సుప్రజ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో బాంబు డిస్పోజల్ స్క్వాడ్ (బీ.డీ.టీం), ప్రొటెక్టింగ్ సర్వీస్ ఆఫీసర్స్ (పీ.ఎస్.ఓ) లకు సంబంధించిన శిక్షణా తరగతులను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఐ.ఎస్. డబ్ల్యూ ఆధ్వర్యంలో జరిగే శిక్షణ తరగతులు గురించి తెలుసుకుని, భద్రతా తనిఖీలు, బందోబస్తు విధుల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి పరిస్థితులైన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఐ.యస్. డబ్ల్యు విజయ్ కుమార్ , వెల్ఫేర్ ఆర్ ఐ థామస్ రెడ్డి , ఆర్.ఐ రమేష్ కృష్ణన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఆర్బీకేల్లో ఎలుకల మందు పంపిణీ

ప్రజాశక్తి-తెనాలిరూరల్



వివరాలు వెల్లడిస్తున్న సహాయ వ్యవసాయాధికారి

తెనాలి మండల పరిధిలో అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఎలుకల మందును ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు మండల సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్ ఉషారాణి తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డ్ వ్యవసాయ కార్యాలయంలో మంగళవారం వివరాలు వెల్లడించారు. రైతులు విధిగా బియ్యం నూకలు, వెజిటబుల్ ఆయిల్ ప్రత్యేకంగా శనగ నూనె తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి ఉచిత ఎలుకల మందు పంపిణీ కార్యక్రమాన్ని మండల పరిధిలోని అన్ని ఆర్‌బికెల్లో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఎలుకలు వలన రైతులు తమ పంటలను నష్టపోరాదనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సామూహిక ఎలుకల నివారణ మందును ఉపయోగించి రైతులు అధిక ఫలసహాయాన్ని పొందాలని సూచించారు. ఎలుకలు నివారణ కోసం ప్రభుత్వం సరఫరా చేస్తున్న బ్రోమోడయోలిన్ మందు పొందాలన్నారు. 5 కేజీలు నూకల్లో 100 గ్రాములు నూనె, 100 గ్రాముల మోతాదులో కలిపిన మందు మిశ్రమాన్ని ఎకరాకు 20 పొట్లాలు వరకూ ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంపై వ్యవసాయ ఉన్నతాధికారులు కొల్లిపర మండలంలో నేడు పర్యటనించనున్నారని తెలిపారు. రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగపరచుకోవలాని సూచించారు.

జిల్లాలో మినీ ఫిష్‌వెండింగ్ యూనిట్లు : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా మత్స్య ఉత్పత్తులు పెంచడంతోపాటు మత్స్య సంపద తలసరి వినియోగాన్ని పెంచేలా ఫిష్ ఆంధ్ర బ్రాండ్‌తో రిటైల్ మార్కెట్ల ఏర్పాటును ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మత్స్య శాఖ, అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మత్స్యశాఖ జిల్లా స్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్స్య సంపద తలసరి వినియోగాన్ని పెంచడానికి ప్రభుత్వం ఫిష్ ఆంధ్ర పథకం క్రింద రాయితీపై రిటైల్డ్ ఔట్ లెట్స్, ఆక్వా హబ్స్ ఏర్పాటుకు రుణాలను మంజూరు చేస్తుందన్నారు. ఈ పథకం క్రింద జిల్లాలో 80 మినీ ఫిష్ వెండింగ్ యూనిట్ల ఏర్పాటుకు లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన నాణ్యమైన మత్స్య ఉత్పత్తులను అందుబాటులో వుంచేందుకు మినీ ఫిష్ వెండింగ్ యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు అర్హత ఉన్న లబ్దిదారులతో దరఖాస్తు చేయించి, ఏర్పాటుకు సంబంధిత శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ మత్స్య శాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో మినీ ఫిష్ వెండింగ్ యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి అందించిన 17 దరఖాస్తులను ఆమోదించి అనుమతి మంజూరు చేయడం జరిగింది. సమావేశంలో జిల్లా మత్స్య శాఖాధికారి గాలి దేముడు, ఇరిగేషన్ శాఖ ఎస్.ఈ ఉమామహేశ్వరరావు, వ్యవసాయ శాఖ , జిల్లా పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

టిడిపి నేతల నిర్బంధం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



గుంటూరులో మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబును పోలీసులు మంగళవారం గృహనిర్బంధంలో ఉంచారు.విశాఖ జిల్లా నుంచి మాజీ మంత్రి బండారు సత్యనారాయణ అరెస్టు నేపథ్యంలో ముందస్తు చర్యల పేరుతోపలువురునాయకులను గృహ నిర్బంధంలో ఉంచగా మరికొంత మందిని అదుపులోకి తీసుకున్నారు. సాయంత్రం కోర్టులో హాజరుపరిచిన తరువాత వీరిని విడిచిపెట్టారు. నగరంపాలెం పోలీసు స్టేషన్ పరిసరాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆంక్షలు విధించారు. ఎవరిని పోలీసు స్టేషన్ పరిసరాలకుఅనుమతించలేదు. అదుపులోకి తీసుకున్న నేతలు కనపర్తి శ్రీనివాసరావు, వేములపల్లి శ్రీరాం ప్రసాద్ తదితరులను పట్టాభిపురం పోలీసు స్టేషన్‌కు తరలించారు. వీరిని టిడిపి పశ్చిమ నియోజకవర్గం ఇన్‌ఛార్జి కోవెలమూడి రవీంద్ర(నానీ) పరామర్శించారు. అధికారులతో చర్చించారు. నక్కా ఆనంద్‌బాబు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. బండారు సత్యనారాయణ మూర్తిని తెలుగుయువత జిల్లా అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ సంఘీభావం తెలిపారు.

రేపటి నుంచి జగనన్న సురక్ష ఆరోగ్య శిబిరాలు

ప్రజాశక్తి-తెనాలి

పేదలకు ఉచిత వైద్యం అందించేందుకు ప్రభుత్వం తలపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరాలు ఈనెల 5 నుంచి ప్రారంభం కానున్నాయని మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు మంగళవారం తెలిపారు. పట్టణంలో ఈనెల ఐదున 1, 2, 3, 40, 41, 42, 43, 44, 45, 46, 47 వార్డు సచివాలయాలకు ఐతానగర్ పొట్టి శ్రీరాములు పార్కులోని కమ్యూనిటీ హాల్లో, అలాగే ఆరవ తేదీన 4 నుంచి 11, 13 సచివాలయాలకు సంబందించి పాత ప్రభుత్వ వైద్యశాల ఆవరణలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో, 7న 25 నుంచి 28, 38,39 సచివాలయాలకు సంబందించి మారీసుపేట ఎన్‌సిఆర్ఎం హైస్కూల్ ఆవరణలో, ఎనిమిదిన 29 నుంచి 32 వార్డు సచివాలయాలకు పాండురంగపేట అర్బణ్ హెల్త్ సెంటర్‌లో ఆరోగ్య శిభిరాలు జరుగుతాయన్నారు. శిభిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందుల పంపిణీ జరుగుతుందన్నారు. శిభిరంలో స్పెషలిష్ట వైద్యులు పాల్గొంటారన్నారు. వైద్యఆరోగ్య శాఖ, మున్సిపల్, రెవిన్యూ, శిశుసంక్షేమం, మలేరియా విభాగం, విద్యాశాఖ, పోలీసు శాఖ సమన్వయంతో నిర్వహించే వైద్య శిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - దుగ్గిరాల



దుగ్గిరాల గ్రామ పంచాయతీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు, సిబ్బందికి మంగళవారం జడ్పిటిసి ఎం అరుణ , సర్పంచ్ బాణావత్ ఖుషి బాయ్ చేతుల మీదుగా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి పారిశుధ్య కార్మికు ల పనితీరును కొనియాడారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో కార్మికుల పాత్ర ప్రముఖమైన దన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కుసుమ శ్రీదేవి గ్రామ కార్యదర్శి రామలింగేశ్వర రావు వైసిపి నాయకులు కంభంపాటి క్రాంతి కుమార్ బాణావత్ వెంకటేశ్వర నాయక్ పాల్గొన్నారు.



రోడ్డు విస్తరణ పనులు వెంటనే ప్రారంభించండి

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పట్టణంలోని జిబిసి రోడ్డు అభివృద్ధి, విస్తరణ పనులు వెంటనే ప్రారంభించాలని స్థానిక ఆర్అండ్‌బి అధికారులను ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే రోశయ్య మాట్లాడుతూ 350 మీటర్లు రోడ్లు అభివృద్ధి పనులు, బిటి రోడ్డు, డివైడర్ల నిర్మాణం, మురుగు కాలువ నిర్మాణం, చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు రూ.10.50 కోట్లు కేటాయించిదన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి వీవర్స్ కాలనీ వరకు రోడ్డు అభివృద్ధి పనులు చేపడతామన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, తెనాలి ఆర్ అండ్ బి డి ఈ నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

ఘనంగా పి అండ్ టి ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ వార్షికోత్సవం

ప్రజాశక్తి-తెనాలి

పట్టణానికి చెందిన దిపి అండ్ టి ఎంప్లాయీస్ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ 60 వార్షికోత్సవం, సర్వ సభ్య సమావేశం ఘనంగా జరిగింది. స్థానిక కొత్తపేటలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో జరిగిన సమావేశానికి అధ్యక్షులు బైరబోయిన శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధులుగా బిఎస్ఎన్ఎల్ తెనాలి ఏజిఎం పి.వెంకటగిరిబాబు, తెనాలి డివిజినల్ పోస్టల్ సూపరింటెండెంట్ డిఎల్ఆర్ఎస్‌జె ప్రసూనారెడ్డి పాల్గొన్నారు. తొలుత సంస్థ వార్షిక నివేదికను కార్యదర్శి సిహెచ్ భాగ్యరాజ్ ప్రవేశపెట్టారు. ఈ ఏడాడి మార్చి నాటికి 3,564 మందికి సభ్యత్వం ఉందన్నారు. గతేడాది కంటే సంస్థ మరింత లాభాల బాటలో ఉందన్నారు. పదవీ విరమణ చేసిన సభ్యులలో సొసైటీలో 30 సంవత్సరాల పైబడి సభ్యత్వం ఉన్నవారికి రూ.12వేల నగదు, 20సంవత్సరాలు పైబడి సభ్యత్వం ఉన్నవారికి రూ.10వేల నగదు, 10 సంవత్సరాలు పైబడి సభ్యత్వం ఉన్నవారికి రూ.8వేల నగదు, షీల్డుతో సత్కరిస్తున్నట్లు తెలిపారు. ఆ ప్రకారం ఈ ఏడాది పదవీవిరమణ చేసిన 70 మందికి రూ.5.52లక్షలు నగదు ప్రోత్సాహకాలను అందించినట్లు చెప్పారు. సొసైటీ సభ్యత్వం ఉండి మరణించిన 27 మందికి సంబందించి వారి కుటుంబసభ్యులకు 2022-23 సంవత్సరానికి గాను వెల్ఫేర్ ఫండ్ నుంచి రూ.64,28,594 చెల్లించినట్లు చెప్పారు. ఈసందర్భంగా ముఖ్యఅతిధులు మాట్లాడుతూ సొసైటీ కార్యక్రమాలను అభినందించారు. మరింత బలోపేతానికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏఎన్‌యూ విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ అబ్దుల్ నూర్‌భాషా, ఉపాధ్యక్షులు డివి అప్పారావు, కోశాధికారి టి.పోతురాజు, డైరెక్టర్లు ఎ.చలపతి రావు, ఎం.రవికుమార్, ఎల్ బాలాజిరావు, యు.సత్యనారాయణ, కె.విజయబాబు, సిహెచ్ వెంకటాద్రి, ఎం.శివయ్య, టి.రవిప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

పాడి రైతులకు రుణాలపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో జగనన్న పాలవెల్లువ పథకంలో నమోదైన రైతులకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను వెంటనే మంజూరు చేసేలా సహకారశాఖ, పశు సంవర్ధకశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ జగనన్న పాల వెల్లువ పథకంలో నమోదైన రైతులకు ఆర్థిక ఆసరా కోసం అందిస్తున్న స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాల మంజూరుపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాల ఉత్పత్తిని పెంపొందించేందుకు అమలు చేస్తున్న జగనన్న పాలవెల్లువ పథకం లోని పాడి రైతులకు రోజువారీ ఖర్చుల నిమిత్తం స్వల్పకాలిక రుణాలు రూ.20వేలు, పాడి గేదెల కొనుగోలు కోసం దీర్ఘకాలిక రుణం రూ. లక్ష సహకార బ్యాంకుల ద్వారా అందించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. దీనికి సంబంధించి జిల్లాలో పాడిరైతులు రెండు వేల మందికి స్వల్పకాలిక ఋణాలు, రెండు వేల మందికి దీర్ఘకాలిక ఋణాలు సహకార బ్యాంకుల ద్వారా మంజూరు చేయించాలని లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ఋణాల కోసం పాడి రైతులు అందించిన దరఖాస్తులను జిల్లా సహకార బ్యాంకు అధికారులు వెంటనే పరిష్కరించి ఋణాలను మంజూరు చేయాలన్నారు. స్వల్పకాలిక , దీర్ఘకాలిక ఋణాలకు అర్హత వున్న పాడి రైతులకు అవగాహన కల్పించి దరఖాస్తు చేయించేందుకు సహకారశాఖ , పశుసంవర్ధక శాఖ , జిల్లా గ్రామీణాభివద్ది శాఖాధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. సమావేశంలో పశు సంవర్ధక శాఖ జె.డి వెంకటేశ్వర్లు , డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్ , జిల్లా సహకార శాఖాధికారి వీరాచారి, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సిఈఓ కృష్ణవేణి పాల్గొన్నారు.


కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, సిఐటియు నాయకులు

పర్సా శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు - నవంబర్ 19న గుంటూరులో రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రముఖ కార్మిక నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఐటియు ప్రథమ అధ్యక్షులు పర్సా సత్యనారాయణ శతజయంతి ఉత్సవాల సందర్భంగా అక్టోబర్, నవంబర్‌లో బహుముఖ కార్యక్రమాలు, నవంబర్ 19న రాష్ట్ర స్థాయి సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ, శత జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ గౌర వాధ్యక్షులు కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. మంగళవారం బ్రాడీపేటలోని సిఐటియు కార్యాలయంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దండా లక్ష్మీనారాయణ, వై.నేతాజితో తదితరులతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడి, ఉత్సవాల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ పర్సా సత్యనారా యణ గుంటూరు జిల్లా, పెదకూరపాడు మండలం, కంభపాడులో జన్మించారని, తన జీవితాంతం కార్మిక ఉద్యమం కోసం వెచ్చించారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పనిచేశారని, ఆంధ్రప్రదేశ్‌లో అన్ని జిల్లాల్లో సిఐటియుని విస్తరించటంలో కీలక పాత్ర పోషించారన్నారు.ఎమ్మెల్యేగా పనిచేసి, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు జరిగిన ఉద్యమంలో తన పదవికి తృణప్రాయంగా రాజీనామా చేశారన్నారు. అటువంటి గొప్ప నేత స్ఫూర్తితో కేంద్రం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కావున ఆయన శతజయంతి ఉత్సవాల నిర్వహణకు జిల్లా ప్రజలు సహకరించాలని కోరారు.నేతాజి మాట్లాడుతూ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా కార్మికుల్లో చైతన్య సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు, సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పర్సా సత్యనారాయణ తెలంగాణ సాయుధ పోరాటంలో అనేక సార్లు అరెస్ట్ అయ్యి తీవ్రమైన జైలు నిర్బంధం అనుభవించా రన్నారు. సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దండా లక్ష్మీనారాయణ, వై.నేతాజి, నిర్వహణ కమిటీ కోశాధికారి ఎం.సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు బి.ముత్యాలరావు, బి.లక్ష్మణరావు, నాయకులు నికల్సన్, జి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్లతో ప్రతి శుక్రవారం మీట్‌ది కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, కాంట్రాక్టర్‌ల సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి శుక్రవారం ఉదయం 10:30 నుండి 11:30 గంటల వరకు కాంట్రాక్టర్లతో మీట్ ది కమిషనర్ కార్యక్రమం చేపడుతున్నామని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. మంగళవారం నగరంలోని కాంట్రాక్టర్లు తాము చేస్తున్న అభివృద్ధి పనుల్లో ఎదురవుతున్న సమస్యలపై కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరాభివృద్ధిలో ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు రెండు కళ్ళు వంటి వారని, క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే సమస్యలు, బిల్లుల చెల్లింపులో వచ్చే సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి శుక్రవారం ఉదయం ప్రత్యేక సమయం కేటాయించడం జరిగిందన్నారు. ఈ సమయంలో కాంట్రాక్టర్‌లు తమ సమస్యలని నేరుగా తమ దృష్టికి తీసుకురావచ్చన్నారు. పనులు పూర్తి అయిన వాటికి ఎంబుక్ చెక్ మెజర్మెంట్ వెంటనే రికార్డ్ చేసి, ఆన్‌లైన్‌లో పెండింగ్‌లో ఉన్న ఫైల్స్‌ను ఏఈ స్థాయి నుండి ఎస్.ఈ. వరకు 3 రోజుల్లో క్లియర్ చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు డెడ్ లైన్ విధించామని తెలిపారు. సిఫార్స్ చేసిన ఫైల్‌కి సంబంధించిన పనుల్లో నాణ్యతా ప్రమాణాలకు సంబందించి థర్డ్ పార్టీ క్వాలిటీ కంట్రోల్ వారి ఆమోదపత్రం విధిగా ఉండాలన్నారు. ఇక నుండి ఇంజినీరింగ్, అకౌంట్స్, ఆడిట్, కాంట్రాక్టర్లతో వాట్సప్ గ్రూపుని ఏర్పాటు చేస్తున్నామని, గ్రూపులో ఆయా సమస్యలు పోస్ట్ చేయవచ్చన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

తొలగించిన ఓట్ల పున:పరిశీలన పూర్తి

– జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ఓటర్ల జాబితా నుంచి తొలగించిన ఓట్ల రీవెరిఫికేషన్, రాజకీయ పార్టీలు అనర్హత ఓట్ల అభ్యంతరాలపై నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా కు తెలిపారు.మంగళవారం రాష్ట్ర సచివాలయం నుంచి ముఖేష్ కుమార్‌మీనా తొలగించిన ఓట్ల రీ వెరిఫికేషన్, రాజకీయ పార్టీలు అనర్హత ఓట్ల అభ్యంతరాలు, ఇంటింటికీ ఓటరు కార్డు వెరిఫికేషన్, ఓటరు దరఖాస్తుల పరిష్కారం తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సూచనలు అందించారు. ఈ కాన్ఫరెన్స్‌లో గుంటూరు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ యం.వేణు గోపాల్‌రెడ్డి, జెసి జి.రాజకుమారి, నగర కమిషనర్ కీర్తి చేకూరి తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ , డిఆర్ఓ కె.చంద్రశేఖర్‌రావుతో కలసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ 2022 జనవరి 6 నుంచి జిల్లాలో వివిధ కేటగిరిలలో తొలగించిన 1,14,592 ఓట్లను క్షేత్రస్థాయిలో రీవెరిఫికేషన్ పూర్తి చేయటం జరిగిందన్నారు. వీటిలో 1,14,293 ఓట్లు సరైన గుర్తించటం జరిందని, మిగిలిన 299 ఓట్లను తిరిగి ఓటర్ల జాబితాలో చేర్పించటం జరిగిందన్నారు. రాజకీయ పార్టీలు 39,304 అనర్హత ఓట్లు ఉన్నాయని తెలిపిన అభ్యంతరంపై పూర్తి స్థాయిలో విచారణ చేయటం జరిగిందని, వీటిలో 23,707 ఓట్లు సరియైనవని గుర్తించటం జరిగిందని, 6115 ఓట్లు వెరిఫికేషన్‌కు ముందే తొలగించారని, 9482 ఓట్లు తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇంటింటికి ఓటరు కార్డుల వెరిఫికేషన్ పూర్తి చేశామని, ఓటర్ల జాబితాలో నూతన ఓటర్ల చేర్పులు, తొలగింపులు, మార్పులకు అవసరమైన దరఖాస్తులు చేయించటం జరిగిందన్నారు. ఓట్లకు సంబంధించిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో సక్రమంగా విచారణ చేసి పరిష్కరించి, ఈఆర్వో నెట్ లో అప్డేట్ చేస్తున్నామన్నారు. ఓటర్ల జాబితాలో డోర్ నెంబర్లలో జంక్ క్యారక్టర్లు లేకుండా మార్పులు చేశామని, ఒకే డోర్ నెంబరుతో పది మంది కంటే ఎక్కువ ఉన్న ఓట్లను క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ పూర్తి చేశామన్నారు. సమావేశం అనంతరం కలెక్టర్ ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో మాట్లాడుతూ ఓటర్ల దరఖాస్తులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో బీఎల్వోలతో సక్రమంగా వెరిఫికేషన్ చేసి పరిష్కరించాలని, ఈఆర్వో నెట్‌లో అప్‌లోడ్ చేయాన్నారు. సమావేశంలో ఈఆర్వోలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు యం.వెంకట శివరామి రెడ్డి, లలితా, జిఎంసి అదనపు కమిషనర్ పెద్ది రోజా, ఆర్డీవో ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, జెసి, తదితరులు

డివిజన్‌ల వారీగా ఆరోగ్య సురక్ష క్యాంపులు

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో డివిజన్ల వారీగా జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను ప్రజలు వినియోగించుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి అన్నారు. మంగళవారం గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని బొంగరాల బీడు వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌ను ఎమ్మెల్యే ముస్తఫా, అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి క్యాంపును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా నగరంలో ఇంటిలో ఎవ్వరు అనారోగ్యంగా ఉన్నా వారికి మెరుగైన వైద్యం అందే వీలుంటుందన్నారు. క్యాంప్‌లలో మహిళలకు, పురుషులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇళ్ల వద్ద రిజిస్ట్రేషన్ ఫారాలు ఇచ్చామని, క్యాంప్‌లో కూడా స్పాట్ రిజిస్ట్రేషన్ చేసి తగిన వైద్య పరీక్షలు చేస్తున్నారని, ఎవరికైనా మెరుగైన వైద్యం అవసరమైతే జిజిహెచ్, ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పిటల్‌కు రిఫర్ చేయడం జరుగుతుందన్నారు. కావున ప్రజలు ఆరోగ్య సురక్ష క్యాంపులను వినియోగించుకోవాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించటానికి ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, సిహెచ్.శ్రీనివాస్, ఎంహెచ్‌ఓ డాక్టర్ భాను ప్రకాష్, ఈ.ఈ. కోటేశ్వరరావు, మేనేజర్ శివన్నారాయణ, కార్పొరేటర్ పాపతోటి అంబేద్కర్ పాల్గొన్నారు.


క్యాంపుల్లో ప్రజలతో మాట్లాడుతున్న కమిషనర్, ఎమ్మెల్యే ముస్తఫా

విజ్ఞాన్‌లో ముగిసిన ఇంటర్ యూనివర్సిటీ గేమ్స్‌మీట్

ప్రజాశక్తి-గుంటూరు : వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో నిర్వహించిన ఇంటర్ యూనివర్సిటీ గేమ్స్ మీట్ మంగళవారం ముగిసింది.ఈ గేమ్స్ మీట్‌లో భాగంగా వాలీబాల్, ఖోఖో పోటీలను నిర్వహించారు. పోటీల్లో కేఎల్ యూనివర్సిటీ (గుంటూరు, హైదరాబాద్), విట్-ఏపీ, ఎస్ఆర్ఎమ్-ఏపీ, తిరుపతి విద్యానికేతన్, నరసరావుపేట జేఎన్‌టీయూ, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, హైదరాబాద్‌లోని మల్లారెడ్డి కాలేజీ, గుంటూరు విజ్ఞాన్స్ యూనివర్సిటీలు తలపడ్డాయి. ఇంటర్ యూనివర్సిటీ గేమ్స్ మీట్ వాలీబాల్ పురుషుల విభాగంలో తిరుపతిలోని విద్యానికేతన్ విజేతగా, విజ్ఞాన్స్ యూనివర్సిటీ, మల్లారెడ్డి కాలేజీ రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. వాలీబాల్ మహిళల విభాగంలో హైదరాబాద్ కేఎల్ యూనివర్సిటీ విజేతగా, విజ్ఞాన్స్ యూనివర్సిటీ రన్నరప్‌గాను, విట్ మూడో స్థానంలో నిలిచాయి. ఖోఖో మహిళల విభాగంలో కేఎల్ యూనివర్సిటీ విజేతగా నిలవగా, విజ్ఞాన్స్ యూనివర్సిటీ రన్నరప్‌గా, నరసరావుపేట జేఎన్‌టీయూ మూడో స్థానంలో నిలిచాయి. ఖోఖో పురుషుల విభాగంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ విజేతగా, కేఎల్ యూనివర్సిటీ రన్నరప్‌గా, నరసరావుపేట జేఎన్‌టీయూ మూడో స్థానంలో నిలిచాయి. విజేతలుగా నిలిచిన జట్లకు ట్రోఫీలతో పాటు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.ముగింపు కార్యక్రమానికి విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ హాజరయ్యారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరక్టర్‌లు పాల్గొన్నారు.



బహుమతులు పొందిన విజేతలతో అధ్యాపకులు

కోవిడ్ ఫైటర్స్ చారిటబుల్ ట్రస్ట్‌కు రూ.2 లక్షలు వితరణ

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ మానవాళిని వణికించిన కరోనా మహమ్మారి బాధితులతో పాటు, గత ఐదు సంవత్సరాలుగా పేద బడుగు వర్గాలకు ఆకలి తీరుస్తూ ఇతర సామాజిక సేవలు అందిస్తున్న గుంటూరు కోవిడ్ ఫైటర్స్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీకృష్ణమూర్తి పేర్కొన్నారు. మంగళవారం బొమ్మిడాల ఫౌండేషన్ తరపున విశేష సేవలు అందిస్తున్న గుంటూరు కోవిడ్ ఫైటర్స్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులకు రూ.2లక్షల చెక్కును శ్రీకృష్ణమూర్తి స్థానిక చంద్రమౌళి నగర్‌లోని తన కార్యాలయంలో అందజేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్ పఠాన్ అల్లాబక్షు మాట్లాడుతూ దాతల సహకారంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిత్యాన్నదానం, పేద ప్రజలకు విద్య, వైద్యం, ఇతర సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ ట్రస్టీ పి.ప్రతీష, ఊటుకూరి నాగేశ్వరరావు, పఠాన్ హబీబ్ భాష తదితరులు పాల్గొన్నారు.


చెక్కు అందచేస్తున్న బొమ్మిడాల కృష్ణమూర్తి తదితరులు